01ATP04FFF.qxd:01ATP04FFF.qxd 05/08/22 11:21 PM Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 05 ఆగస్టు 2022 పేజీలు : 04

అనంతలో కుమ్మరించిన వర్షం

- ప్రవహిస్తున్న పెన్నా, చిత్రావతి నదులు
- పేరూరు డ్యాం గేట్లు ఎత్తివేత

ఉధృతంగా ప్రవహిస్తున్న పెన్నానది

పెన్నా నదిలో నీరు ప్రవహిస్తున్న దృశ్యం

అనంతపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లాలో గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలతో వంకలు, వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. గురువారం రోజు ఉమ్మడి అనంతపురం జిల్లాలో వర్షాలతోపాటు ఎగువప్రాంతమైన కర్ణాటకలో వర్షాలు రావడంతో పెన్నానది,చిత్రావతి నదులు కూడా పొంగిప్రవహిస్తున్నాయి. పెన్నానదిపై నిర్మించిన చాగళ్లు జలాశయం నీటితో నిండటంతో బుధవారం రోజు తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి గేట్లు ఎత్తి నీటిని కిందికి వదిలారు. చాగల్లు రిజర్వాయర్‌లోకి 1000 క్యూసెక్కుల నీరు వస్తుండగా ఒక గేటు తెరిచి 2వేలక్యూసెక్కుల నీటిని పెన్నా నదిలోకి వదులుతున్నారు. వర్షం తగ్గితే.. 2000 క్యూసెక్కుల బదులు 1000 క్యూసెక్కుల నీటిని కిందికి వదలాలన్నారు. ఇదే సమయంలో రామగిరి మండలం పేరూరు రిజర్వాయర్ కూడా నీటితో నిండింది. కర్ణాటకలో భారీ వర్షాలు రావడంతో పేరూరు ప్రాజెక్టు గేట్లను కూడా గురువారం రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి గేట్లు ఎత్తి నీటిని కిందికి వదిలారు. పేరూరుడ్యాం నీటితో నిండటంతో రైతుల సమక్షంలో ఆనందోత్సాహాల మధ్య గంగపూజ నిర్వహించారు. ఈ విధంగా పెన్నా నది, చిత్రవతి నదులు నీటితో పారుతుండటం పట్ల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వర్షపాత వివరాలు పరిశీలిస్తే.. గురువారం రోజు పెనుకొండలో 77.8, పుట్టపర్తిలో 72.6, నల్లమాడలో 69, అమడగూరులో 47, శింగనమలలో 46, ముదిగుబబ్లు 44.6, పరిగిలో 40.4, బుక్కపట్నంలో 37.4, నంబులపూలకుంటలో 35.2, ఓడిసిలో 32.8, కదిరిలో 31.2, కొత్తచెరువులో 26.4, రొద్దంలో 24.6, గుడిబండలో 23.8, రామగిరిలో 23.2 మి.మీ వర్షం పడింది. కూడేరులో 44.2, కంబదూరులో 37.4, కణేకల్లు 27.2, శింగనమలలో 25, ఆత్మకూరులో 24, శెట్టూరు 18.4 మి.మీ వర్షం కురిసింది. ఈ విధంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఓ మోస్తారు భారీ వర్షాలు వివిధ మండలాల్లో కురిశాయి.

రాజన్న కుటుంబం వచ్చిందంటే
వానలు పుష్కలంగా వస్తాయి

- రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి
- పేరూరు డ్యాం గేట్లు ఎత్తి దిగువ ప్రాంతానికి నీళ్లు వదిలిన ఎమ్మెల్యే

గంగపూజ చేస్తున్న ఎమ్మెల్యే తదితరులు

రామగిరి, ఆగస్టు 4 ప్రభాతవార్త

పేరూరు డ్యాంకు నీరు తీసుకొస్తామని 2009లో రాప్తాడులో జరిగిన సభలో దివంగతవైఎస్ రాజశేఖర్‌రెడ్డి మాట ఇచ్చారు. ఆఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వ ంలో నీళ్లు తీసుకొచ్చామని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. గురువారం రామగిరి మండలం పేరూరు డ్యాం నుంచి దిగువ ప్రాంతానికి నీళ్లు వదలడానికి ఎమ్మెల్యే గేట్లు ఎత్తారు. ముందుగా డ్యాంలో గంగపూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేరూరు డ్యాంకు నీళ్లు తీసుకురావడం కోసం భగీరథ ప్రయత్నం జరిగితే భగవంతుడు ఆశీర్వదించాడన్నారు. డ్యాంకు నీరు రావడంతో రాజన్న కల నెరవేరిందన్నారు. హంద్రీనీవా నీళ్లు తురకలాపట్నం వద్ద వదిలి అక్కడి నుంచి పెన్నానది కాలువల ద్వారా 2020 నుంచి వరుసగా మూడేళ్లు డ్యాంకు నీళ్లు తీసుకొచ్చామన్నారు. పై నుంచి దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి ఆశీర్వాదం ఉంది కాబట్టే ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు పుష్కరలంగా పడుతున్నాయన్నారు.

డ్యాం నుంచి ఉవ్వెత్తున ఎగిసి పడుతున్న నీరు

నీటిని వదులుతున్న ఎమ్మెల్యే

అదనంగా రెండు టీఎంసీల నీరు..!

కర్ణాటక ప్రాంతంలో వర్షాలు భాగా కురుస్తుండటంతో నాగలపుడక మీదుగా పేరూరు డ్యాంకు నీళ్లు చేరుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. డ్యాం దాదాపు నిండిపోయిందన్నారు. 12 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. చరిత్రలో ఎన్నడూ కూడా రెండు రోజుల్లో పేరూరు డ్యాం నిండేంత నీళ్లు రాలేదన్నారు. నాగల మడక డ్యాం వద్ద 13 వేల క్యూసెక్కుల ఔట్ చూపిస్తోందన్నారు. జయ మంగిరినది పినాకిని నదితో కలిసిందన్నారు. హగరి చెరువు మరువ పారుతోందన్నారు. రొద్దం బ్రిడ్జిపై నీల్లు పోతున్నాయన్నారు. నాగలమడక చెక్ డ్యాం మీద నాలుగు అడుగుల మేర ఫ్లో అవుతోందన్నారు. కనీసం రెండు టీఎంసీల నీళ్లు పేరూరు డ్యాం కెపాసిటీ కంటే అదనంగా వచ్చే అవకాశం ఉందన్నారు. అందు కోసమే దిగువ ఉన్న పెన్నా నది గర్భంలోకి నీళ్లు వదిలామన్నారు. దీంతో కంబదూరు, బెళుగుప్ప, ఆత్మకూరు, కనగానపల్లి మండలాల్లో పూర్తిగా భూ గర్భ జలాలు పెరిగే అవకాశం ఉందన్నారు. చివరిగా పిఏబిఆర్ డ్యాంకు నీరు చేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలోరాప్తాడు సీనియర్ నాయకులు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి, మండల కన్వీనర్లు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టర్లు, మండల నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

ఎంపి గోరంట్ల మాధవ్ వీడియో వైరల్

- నిజమా? మార్ఫింగ్ చేశారా ??
- ఫోరెన్సిక్ ల్యాబ్‌కు వీడియోలను పంపిన పోలీసు అధికారులు
- ఏ విచారణకైనా సిద్ధమంటున్న ఎంపి గోరంట్ల మాధవ్
- తప్పు చేసినట్లు నిజమని తేలితే చర్యలు తప్పవంటున్న సజ్జల
- జిమ్ వీడియోను మార్ఫింగ్ చేశారంటున్న ఎంపి గోరంట్ల మాధవ్
- టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు
- జిల్లా ఎస్పీ, సైబర్ క్రైంకు ఫిర్యాదు



వైరల్ అయిన వీడియో చిత్రాలు, ఎంపి గోరంట్ల మాధవ్ జిమ్‌లో ఉన్న ఫోటోలు

టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో సిఐ రాఘవన్‌కు ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

అనంతపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త బ్యూరో

ఉమ్మడి అనంతపురం జిల్లా హిందూపురం పార్లమెంట్ సభ్యులు, వైసీపీ నేత గోరంట్ల మాధవ్ ఒక మహిళతో న్యూడ్‌గా వీడియో కాల్‌లో మాట్లాడుతున్నట్లు వీడియో ఒకటి గురువారం ఉదయం బయటికొచ్చింది. ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది.

ఆ వీడియోలో న్యూడ్‌గా ఉన్న హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ మహిళతో మాట్లాడుతున్నాడు. మహిళతో సెక్సువల్‌గా మాట్లాడుతున్నట్లుగా సోషల్ మీడియాలో ప్రచారం సాగింది. హిందూపురం ఎంపి తీరును నెటిజన్లు తీవ్ర స్థాయిలో మండి పడుతున్నారు. ఒక బాధ్యతాయుతమైన ఎంపి ఇలాంటి పనులు చేసేదేంటి అని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వైసీపీ నేతలు ఈ సంఘటనపై సమాధానం చెప్పుకోలేని రీతిలో ఉన్నారు. అయితే టీడీపీ నేతలైతే ఎంపి మాధవ్‌పైన కోపంతో ఉన్నట్లుగా విమర్శలు చేస్తున్నారు. గోరంట్ల మాధవ్‌పై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఎంపి పదవికి అనర్హుడంటూ టీడీపీ నేతలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. ఇది నిజమా కాదా అన్నది అధికారులు తేల్చాల్సి ఉంది. తాను జిమ్‌లో ఉండగానే తీసుకున్న ఫోటోలను వీడియోలను ఒక మహిళతో మాట్లాడుతున్నట్లుగా మార్ఫింగ్ చేశారని ఎంపి గోరంట్ల మాధవ్, వైసీపీ నేతలు చెబుతున్నారు. ఈ సందర్భంగా జిమ్‌లో తాను తీసుకున్న ఫోటోలను కూడా సోషియల్ మీడియాలో పెట్టారు. జిమ్‌లో ఉండగా తీసుకున్న వీడియోలను మహిళతో సెక్సువల్‌గా మాట్లాడుతున్నట్లు మార్ఫింగ్ చేశారని, ఇది టీడీపీ నేతల కుట్ర అని తెలుగు దేశం పార్టీకి చెందిన చింతకాయల విజయ్, పొల్లూరు వంశీ, శివకృష్ణలు చేసిన కుట్ర అంటూ ఎంపి గోరంట్ల మాధవ్ ఆరోపణలు చేశారు. వీరితోపాటు ఇంకా ఎవరైనా టీడీపీ నాయకులు ఉండవచ్చని విచారణచేస్తే వారి కుట్ర భయపటడుతుందన్నారు. వీడియోలను మార్ఫింగ్ చేసి నన్ను అప్రతిష్టపాలు చేసే కుట్ర, కుతంత్రం జరుగుతోందని ఏ విచారణకైనా సిద్ధమని, ఇప్పటికే జిల్లా ఎస్పీ, సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఎంపి గోరంట్ల మాధవ్ చెబుతున్నారు. ఆ వీడియో ఫోరెన్సిక్ టెస్టుకైనా సిద్ధమే అన్నారు. ఇదిలా ఉండగా సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియోలను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు కూడా పోలీసులు పంపినట్లు తెలియవచ్చింది.

టూ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు..

ఎంపి గోరంట్ల మాధవ్‌ను అప్రతిష్టపాలు చేసేందుకు నగ్నంగా ఉన్నట్లు వీడియోలను మార్ఫింగ్ చేసి వైరల్ చేశారని, ఈ సంఘటనపై దర్యాప్తు చేసి అనంతపురం టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎంపి గోరంట్ల మాధవ్ అభిమానినంటూ వెంకటేశ్వర్లు అనే వ్యక్తికి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంకటేశ్వర్లు వెంట ఎంపి గోరంట్ల మాధవ్ పిఎ చందు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదును అందించారు. వీడియో వైరల్ వెనుక ఎవరున్నారో.. పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని పోలీసులు వాస్తవాలు వెలుగులోకి తెచ్చి సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వెంకటేశ్వర్లు టూటౌన్ స్టేషన్లఓ ఫిర్యాదు చేశారు. వీడియో వైరల్ అయిన సంఘటనపై పూర్తి స్తాయిలో దర్యాప్తు చేస్తామని అనంతపురం టూటౌన్ సిఐ రాఘవన్ చెప్పారు. ఇదిలా ఉండగా ఎంపి గోరంట్ల మాధవ్ ఒక మహిళతో న్యూడ్‌గా వీడియో కాల్ చేసిన సంఘటన వైరల్ కావడంతో ఈ సంఘటనపై నిజానిజాలు తెలుసుకునేందుకు జిల్లా పోలీసు అధికారులు పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టారు. విచారణలో ఎంపి గోరంట్ల మాధవ్ తప్పు ఉందని తేలితే.. పార్టీ పరంగా కూడా కఠిన చర్యలు తీసుకుంటామని వైసీపీ ప్రభుత్వం హెచ్చరిక చేయడం చర్చనీయాంశంగా మారింది.

టీడీపీ నేతలపై ఎంపి గోరంట్ల మాధవ్ తరచూ విమర్శలు :

హిందూపురం పార్లమెంట్ సభ్యులు గోరంట్ల మాధవ్ పలుసార్లు టీడీపీ నేతలపై విమర్శలు సంధించి చర్చనీయాంశంగా మారాడు. తాడిపత్రి నియోజకవర్గం పెద్దపప్పూరు మండలం చిన్నపొలమడలోని ప్రబోధానందస్వామి ఆశ్రమంలో గతంలో జరిగిన సంఘటనలో అప్పటి ఎంపి జెసి దివాకర్‌రెడ్డి పోలీసులపై చేసిన అనుచిత వ్యాఖ్యలు అప్పట్లో చర్చనీయాంశంగా మారాయి. పోలీసుల వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసే విధంగా అప్పట్లో జెసి దివాకర్‌రెడ్డి వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఆ సమయంలో సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా ఉంటూ జిల్లా పోలీస్ అధికార సంఘంలో సభ్యుడిగా ఉన్న గోరంట్ల మాధవ్, తనదైన శైలిలో జెసి దివాకర్‌రెడ్డిపై స్టేట్‌మెంట్ ఇచ్చి చర్చనీయాంశంగా మారారు. పోలీసులు అంటే మగాళ్లంటూ మీసం తిప్పి అప్పట్లో టీడీపీ హయాంలో ఎంపి జెసి దివాకర్‌రెడ్డి స్టేట్‌మెంట్‌కు కౌంటర్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇటీవల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర స్థాయి ప్లీనరీ నిర్వహించి ఆ ప్లీనరీలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు యువ నాయకుడు లోకేష్‌పై బహిరంగంగా అనుచిత వ్యాఖ్యలు చేసి సంచలనం సృష్టించారు. చంద్రబాబు, లోకేష్‌పై పత్రికల్లో రాయలేని విధంగా పలు విమర్శలు చేశారు. ఎంపి గోరంట్ల మాధవ్‌పలు సందర్భాల్లో మాట్లాడుతూ.. చంద్రబాబు అధికారంలోకి వస్తే వర్షాలే రావని, కరువులు వస్తాయని విమర్శలు చేస్తూ వచ్చారు. ఈ విధంగా తెలుగు దేశం పార్టీ ముఖ్య నాయకులను ఎంపి గోరంట్ల మాధవ్ టార్గెట్ చేయడం వల్లే టీడీపీ వర్గీయులు ఎవరైనా ఎంపి గోరంట్ల మాధవ్ జిమ్‌లో తీసుకున్న వీడియోలను ఇలా మార్ఫింగ్ చేసి వదిలారా అన్నది కూడా చర్చనీయాంశంగా ఉంది. లేక ఎంపి గోరంట్ల మాధవ్ నిజంగా తప్పు చేసి మహిళతో అసభ్యంగాప్రవర్తించారు అన్నదికూడా పోలీసు అధికారుల విచారణలో తేలాల్సి ఉంది.

ఎవరీ గోరంట్ల మాధవ్.. !

హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్‌ది కర్నూలు జిల్లా. ఎస్ఐగా పోలీస్‌శాఖలో చేరి శాఖా పరంగా మంచిపేరు తెచ్చుకున్నారు. ఎక్కువగా అనంతపురంజిల్లాలోనే ఎస్ఐగా, సిఐగాపనిచేశారు. గోరంట్ల మాధవ్ పని విధానం ప్రత్యేకం. నేరస్తులకు కౌన్సిలింగ్ చేయడం తనదైన శైలిలో చేసేవాడు. మామూలుగా ఎస్ఐ, సిఐల దగ్గర టేబుల్‌పై రూల్ కట్టె, నడుముకు బెల్టు, తలపై టోపీ ఉంటుంది. అయితే గోరంట్ల మాధవ్ ఎస్ఐగా, సీఐగా పని చేసినప్పుడు పక్కన కొరడా, సొలకాల లాంటివి ప్రత్యేక వస్తువులు కూడా పెట్టుకుని వాటి ద్వారా నేరస్తులకు కౌన్సిలింగ్ ఇచ్చి హడల్ పుట్టించే వారు. ఈ విధంగా వివిధ సంఘటనల ద్వారా పొగడ్తలతోపాటు విమర్శలు కూడా వచ్చాయి. 2019 ఎన్నికల సమయంలో గోరంట్ల మాధవ్ తన ఉద్యోగానికి వాలెంటరీ రిటైర్‌మెంట్ ప్రకటించి వైఎస్ఆర్‌సిపిలో చేరారు. కురుబ సామాజిక వర్గానికి చెందిన గోరంట్ల మాధవ్‌కు హిందూపురం లోక్‌సభ టికెట్టును వైసీపీ ఇవ్వడం, వైసీపీ గాల్లో గోరంట్ల మాధవ్ హిందూపురం లోక్ సభ సభ్యునిగా గెలుపొందడం చకచకా జరిగిపోయాయి. ఈ నేపథ్యంలో ఎంపి గోరంట్ల మాధవ్‌పై ప్రస్తుతం వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడం చర్చనీయాంశంగా మారింది. పూరిత దర్యాప్తుచేస్తే తప్పా అసలు విషయాలు బహిర్గతం అవుతుంది.

హంద్రీనీవా కాలువలో దూకిన 10వ తరగతి విద్యార్థిని

-తల్లి మందలించడంతో ఏడుస్తూ వెళ్లి కాలువలో దూకేసిన వైనం

-2 సబ్జెక్టుల్లో తప్పి సప్లిమెంటరీలో ఒకటి మాత్రమే పాసవ్వడంతో మనస్థానం -కాలువ పొడువునా గాలిస్తున్న విద్యార్థిని కుటుంబ సభ్యులు, పోలీసులు

విద్యార్థిని ఇంటివద్ద గుమిగూడిన జనం

బోయ యజిత

ఉరవకొండ, ఆగస్టు 4 ప్రభాతవార్త

10వ తరగతి పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థిని హంద్రీనీవా కాలువలో దూకి ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన ఘటన మండల పరిధిలోని వై.రాంపురం గ్రామంలో గురువారం మధ్యాన్నం చోటు చేసుకొంది. విద్యార్థిని కుటుంబ సభ్యులు, పోలీసుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే... వై.రాంపురం గ్రామానికి చెందిన బోయ ఎర్రిస్వామి, శ్రీలక్ష్మి దంపతులకు యజిత, చాముండి, హరి సంతానంకాగా పెద్ద కుమార్తె అయిన బోయ యజిత గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతోంది. ఏప్రిల్‌లో జరిగిన 10వ తరగతి పరీక్షల్లో లెక్కలు, సాంఘిక శాస్త్రం సబ్జెక్టుల్లో ఫెయిల్ అయింది. దీంతో జూలైలో సప్లిమెంటరీ పరీక్ష రాయగా లెక్కల్లో మళ్లీ ఫెయిల్ కావడంతో తల్లి మందలించినట్లు సమాచారం. దీంతో మధ్యాన్నం తన తమ్ముడు హరిను వెంట బెట్టుకొని ఇంటినుంచి ఏడ్చుకొంటూ బయటకు వెళ్లిన యజిత గ్రామ సమీపంలోని హంద్రీనీవా కాలవ వద్దకు చేరుకొని తమ్ముడికి తన ఒంటిపై ఉన్న కమ్మలు, కాళ్ల పట్టీలు ఇతరత్రా నగలు ఇచ్చి కాలువ గట్టుపై వదిలేసి నిండుగా ప్రవహిస్తున్న కాలువలో దూకేసింది. దీంతో విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, స్థానికులు వెంటనే కాలవ వద్దకు చేరుకొని గాలింపు నిర్వహిస్తున్నా విద్యార్థిని ఆచూకీ లభించడంలేదు. పోలీసులు గ్రామానికి చేరుకొని విద్యార్థిని తల్లితో సమాచారం సేకరించారు. తల్లిదండ్రులు విడిపోవడంతో యజిత తల్లితో కలిసి తన పెదనాన్న యంగముని ఇంట్లో ఉంటోందని తెలిసింది.

దూదేకుల సంఘం జిల్లా అధ్యక్షునిగా నబీరసూల్

అనంతపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా ముస్లిం దూదేకుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షునిగా నబీరసూల్‌ను ఎన్నుకున్నారు. గతంలో దూదేకుల సంఘం అధ్యక్షునిగా వున్న దాదాకలందర్ కాలపరిమితి ముగియడంతో గురువారం దూదేకుల భవన్‌లో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కులసభ్యులందరు కలిసి దాదాకలందర్ ఆధ్వర్యంలో అక్కంపల్లి నబీరసూల్‌ను నూతన జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా సత్యసాయి జిల్లా అధ్యక్షునిగా కొనసాగేవిధంగా దూదేకుల కులసభ్యులు నిర్ణయించారు. ఇందులో భాగంగా దూదేకుల సంఘం కార్పోరేషన్ డైరెక్టర్ అల్లిపీర, రాష్ట్ర దూదేకుల సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ గౌస్‌పీర్, పి.నిజాం, స్టార్ కుళ్లాయప్ప, పట్నం రహీంభాయ్, అభినయ మస్తాన్, దూదేకుల సిద్ధయ్య, తదితర సంఘం కార్యవర్గసభ్యుల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది

నబీరసూల్‌ను సన్మానిస్తున్న దృశ్యం

సమస్యలు పెండింగ్‌లో ఉంటే చర్యలు తప్పవు

-శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

వీడియో కాన్ఫరెన్స్ నందు పాల్గొన్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

శ్రీసత్యసాయిజిల్లా, ఆగస్టు 04, ప్రభాతవార్త ప్రతినిధి:

తహశీల్దార్, ఉపతహశీల్దార్, విఆర్ఓల లాగిన్‌లలో ఉండే సమస్యలను వచ్చే సమావేశంలోపు పరిష్కరించాలని, లేకుంటే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ హెచ్చరించారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన హాలు నందు బియాండ్‌ఎస్ మ్యూటేషన్లు, బియాండ్ ఎల్ఎల్ఎలు, రీ సర్వేలపై సిసిఎల్ఎ కమీషనర్ సాయిప్రసాద్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్‌తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిసిఎల్ఎ సాయి ప్రసాద్ కలెక్టర్లను ఉద్దేశించి మాట్లాడుతూ, జిల్లాల్లో మ్యూటేషన్లలో ఉన్న సమస్యలను పరిష్కరించి సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ మాట్లాడుతూ, మ్యూటేషన్లలో చేయవలసిన మార్పులు వచ్చేవారికిని పూర్తి చేయాలని ఆదేశించారు. బియాండ్ ఎస్ఎల్ఎ ఎక్కువగా ఉన్నాయని, వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, జిల్లాలో రీ సర్వే బాగానే జరుగుతోందని, వాటితో పాటు మ్యూటేషన్లు ఎస్ఎల్ఎలో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, భూ సర్వే మరియు రికార్డుల శాఖ సహాయ సంచాలకులు రామకృష్ణ, ఎవో గోపాల కృష్ణ, తదిరతులు పాల్గొన్నారు.

భవన నిర్మాణాల్లో ప్రగతి కనబరచండి

పంచాయతీ రాజ్ శాఖ ద్వారా చేపడుతున్న భవన నిర్మాణాలలో ప్రతి వారం ప్రగతి కనబరచాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి గోపాల కృష్ణ ద్వివేది కలెక్టర్లను ఆదేశించారు. గురువారం ప్రభుత్వ భవన నిర్మాణాలు, పారిశుద్ధ్యం, మరుగుదొడ్ల నిర్మాణాలు, కాంపోనెంట్ నిధులు తదితర అంశాలపై కమీషనర్ కోనశిధర్‌తో కలసి వీడియో కాన్ఫరెన్స్ నందు స్థానిక కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, పంచాయతీ రాజ్ జిల్లా అధికారి విజయ్‌కుమార్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు విజయేంద్రప్రసాద్, గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ రషీద్, ఎన్‌సిపిఆర్ గోపాల్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యకార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది మాట్లాడుతూ, జిల్లాలో ఎంత ఖర్చు చేయగలుగుతారో మరిన్ని పనులు చేపట్టాలని, ఆయా శాఖల అధికారులు ప్రతి వారం ప్రగతి కనబరిచేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు.

సంతృప్తికరంగా 'నాడు-నేడ్లు పనులు

జిల్లాలో నాడు నేడు పనలు సంతృప్తికరంగా జరుగుతన్నట్లు జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం విజయవాడ నుండి మనబడి నాడు-నేడు పరోగతిపై రాష్ట్ర విద్యాశాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ బి.రాజశేఖర్, కమీషనర్ సురేష్‌కుమార్‌లు వివిధ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో శ్రీసత్యసాయి జిల్లా గురించి కోరిన వివరణ మేరకు కలెక్టర్ బసంత్‌కుమార్ మాట్లాడుతూ, మనబడి నాడు-నేడు రెండవ దశలో 1120 పాఠశాలలను ఎంపిక చేశామని, 932 పాఠశాలలకు పరిపాలన అనుమతులు చేయడం జరిగిందన్నారు. 400 పాఠశాలలకు 19 కోట్ల 29 లక్షలు విడుదల చేయగా, రూ.5.39 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. మిగిలిన మొత్తాన్ని సత్వరం ఖర్చు చేసి పనులు పూర్తి చేయాలని ఇంజనీర్లను ఎంఇఒలను, ప్రధానోపాధ్యాయులను ఆదేశించడం జరిగిందన్నారు. విద్యా కానుక కిట్లను విద్యార్థినీ విద్యార్థులందరికీ పంపిణీ చేయడం జరిగిందని, అంగన్‌వాడీ కేంద్రాలను ప్రీ ప్రైమరీ పాఠశాలలుగా రూపొందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షి, సమగ్ర శిక్ష ప్లానింగ్ కో ఆర్డినేటర్ మదన్‌మోహన్‌లు పాల్గొన్నారు.

06ATP04.qxd:06ATP04.qxd 05/08/22 11:22 PM Page 1

పేదల అర్థిక స్వావలంభనకే నవరత్నాల పథకాలు -మంత్రి ఉషశ్రీచరణ్

కళ్యాణదుర్గం, అగస్టు 4 ప్రభాతవార్త

పేదల అర్థిక స్వాలంభన సాధించి, మెరుగైన జీవితాలు గడపాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నవరత్నాల పథకాలు అమలు చేస్తున్నట్లు మంత్రి ఉషశ్రీచరణ్ పేర్కొన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని ముదిగల్లు గ్రామంలో గడప,గడపకు ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ గోపారం హేమావతి, పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, మున్సిపల్ వైస్ చైర్మన్ జయం ఫణీంద్ర,పూజారి తిమ్మప్ప, అప్జల్, నరేంద్రరెడ్డి తదితరులతో కలసి ఇంటి,ఇంటికీ కలియ తిరుగుతూ నవరత్నాల పథకాలు అందుకుంటున్న లబ్దిదారులను కలుసుకుని వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఎన్ని అర్థిక ఇబ్బందులు ఎదురైనా పేదవారి కోసం నవరత్నాలను అందించిన జగనన్న రుణం తీర్చుకోవాలంటే మరలా 2024లో ఫ్యాన్ గుర్తుకే ఓటు వేస్తామని పలువురు మంత్రికి భరోసా ఇచ్చారు.ఈ సంద ర్భంగా మంత్రి జగనన్నకు పేదప్రజలందరూ తోడుగా నిల వాలని, భవిష్యత్తులో మరి న్ని సంక్షేమ పథకాలతో పేదల జీవితాలలో వెలుగులు నింపేందుకు బడుగు, బలహీన వర్గాల న్నీ వెన్నంటి నిలవాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయ కులు, కార్యకర్తలు పాల్గొ న్నారు.

ముదిగల్లు గ్రామంలో గడప,గడపకు ప్రభుత్వం నిర్వహిస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్

ఫంకా పాలనను అష్టదిగ్బంధం చేద్దాం.."పచ్చ"ని పాలన సాధిద్దాం

- గోరంట్లలో పది క్లస్టర్లు..5 వేల మందిక ఒక ఇన్‌చార్జ్..వంద మందికి ఒక వాలంటీర్..ఇదే వ్యూహం
- జగన్ ఓటమి కళ్లు ముందు కనిపిస్తోంది..భయపెట్టాలని చూస్తారు..భయపడకండి
- సభ్యత్వ నమోదు సమీక్షలో కార్యకర్తలకు పిలుపునిచ్చిన పార్థసారథి

గోరంట్ల, ఆగస్టు 4 ప్రభాతవార్త

రాష్ట్రంలో నానాటికి ప్రభుత్వ పాలన అస్తవ్యస్తంగా మారుతోందని వాటికి తోడు వైకాపా ప్రజా ప్రతినిధులు సైతం తల దించుకునేలా వ్యవహరిస్తున్నారని వారి పాలనను ఎండగడుతూ ప్రభుత్వాన్ని అష్టదిగ్బంధం చేస్తూ రాష్ట్రంలో పచ్చని పాలనను సాధించుకోవాల్సిన అవసరం ఆసన్నమైందని సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే బికె పార్థసారథి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సభ్యత్వనమోదు కార్యక్రమాల సమీక్షా సమావేశా లను పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి నివాస ప్రాంగణంలో మండల స్థాయి కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి పార్థసారథి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు మండల కన్వీనర్ పులేరు సోమశేఖర్, జిల్లా కార్యదర్శి కొత్తపల్లి నరసిం హులు, బిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గిరిధర్‌గౌడ్, తెలుగుయువత రాష్ట్రకార్యదర్శి నరేష్‌యాదవ్, సీనియర్ నాయకులు నీల కంఠారెడ్డి, మాజీ జెడ్‌పిటిసి గోపాల్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి చింతా భాస్క ర్‌రెడ్డి, బెల్లాల చెరువు చంద్ర, మైనార్టీ సెల్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి అజంతుల్లా, షమీర్ బాష, వెంకటరంగారెడ్డి, రవినాయక్, బాల కృష్ణచౌదరి, మల్లాపల్లి వెంకట రెడ్డి, సింగిరెడ్డిపల్లి ప్రభాకర్, నర్సురావు, అమ్మిబాయి, రామచంద్రారెడ్డి, ఉమాశంకర్, తదితరుల ఆధ్వర్యంలో ఈ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో బికె పార్థసారథి మాట్లా డుతూ రాష్ట్రంలో పాలన అస్తవ్యస్తంగా మారుతోందని ప్రజలను పాలించే పాలకులే రాక్షసత్వం వహిస్తున్నారని ప్రశ్నించే వారిపై కేసులు నమోదు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరి పాలనకు చరమగీతం పాడే సమయం ఆసన్న మైందని ప్రస్తుతం వైసిపి నాయకులు నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాల్లో ప్రజలు వారిని తరుము తున్నారని వారి వైఫల్యా లకు ఆ సంఘటనలే కారణమని పేర్కొ న్నారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలతో ప్రజలు విసిగిపోయారని ప్రస్తుతం ప్రజల పక్షాన టిడిపి శ్రేణులు అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా వుందని పార్టీ శ్రేణులకు ఫిలుపునిచ్చారు. సభ్యత్వనమోదు ప్రతి ఒక్కరికి చాలా ముఖ్యమని వాటి వల్ల పార్టీ గుర్తింపు తో పాటు పార్టీ ద్వారా బీమా సైతం పొందే అవకాశం లభిస్తుందన్నారు. జిల్లాలో అత్యధిక సభ్యత్వాలు నమోదు చేసిన నియోజకవర్గ ం రాప్తాడు నియోజకవర్గం నిలిచిందని పెను కొం డ రెండవ స్థానంలో వుందని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం సభ్యత్వ నమో దును వేగవంతం చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. కొంత మంది లీడర్లకు ప్రత్యేక బాధ్యతలు అప్పగించి వారి ద్వారా సభ్యత్వ నమోదు చేయాలనే లక్ష్యమని ఆయన తెలిపారు. ము ఖ్యంగా భవిష్యత్తు ప్రణాళికలో భాగంగా ప్రసుత్తం గోరంట్ల మండలంలోని 20 పంచాయతీలను పది క్లస్టర్లుగా అందులో 5 మందికి ఒక ఇన్‌చార్జ్, అలాగే వంద మందకి ఒక వాలంటీర్ తరహా వ్యక్తికి బాధ్యతలు అప్పగిస్తూ పార్టీని పటిష్టం చేయాల న్నదే ముందున్న వ్యూహమని ఆయన శ్రేణులకు సూచించారు. ఈ కార్ య్రక మంలో వానవోలు జిలాన్‌బాష, రవి, హరి, నర్సు రాము, గంగిరెడ్డి, ఎన్‌వి నారాయణ, వెంకటేష్, మనోహర్, కన్నారెడ్డి, షణ్ముఖ, భరత్, కృష్ణమూర్తి, రాఘవనాయుడు, నరేంద్రరాయల్, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి జిల్లా అధ్యక్షులు పార్థసారథి

సమావేశానికి హాజరైన టిడిపి శ్రేణులు

నియోజకవర్గంలో అన్ని చెరువు నిరక జలాలు అందిస్తాం

- మడకశిర ఎమ్మెల్యే తిప్పేస్వామి

అమరాపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త నియోజకవర్గంలోని ఐదు మండలాల్లోని అన్ని చెరువులకు నికర జలాలను అందించి ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని మడకశిర ఎమ్మెల్యే డి. తిప్పేస్వామి తెలిపారు. అమరాపురం పట్టణంలోని ఎపీడీవో కార్యలయ ఆవరణంలో గురువారం కొత్తగా మంజూరు అయిన పింఛన్ల పంపిణీ కార్య క్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈ కార్య క్రమం నందు ఎంపీపి కెంకర వీరన్న అధ్యక్షత వహించగా ఎంపీడీవో మునిస్వామి ఆధ్వర్యంలో ఈ కార్య క్రమం నిర్వహించారు. ముఖ్య అతిథు లుగా ఎమ్మెల్యేతోపాటు రాష్ట్ర వక్కలిగ కార్పొ ేషన్ చైర్మన్ నళిని రంగేగౌడ్, తహశీ ల్దార్ సురేష్‌కుమార్, జెడ్పీటీసీ స్వారక్క నరసింహామూర్తి, వైస్ ఎంపీపీలు కృష్ణమూ ర్తి లతిత మ్మల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ంలోని అన్ని వర్గాలను అభివృద్ధి పర్చాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారన్నారు. ప్రతి కుటుంబానికి అభివృద్ధి సంక్షేమ పథకాలను అందించా లన్న లక్ష్యంతో సచివాయ వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థ తీసుకోచ్చారని ఆయన పేర్కొన్నారు. సత్యసాయి జిల్లాలో అత్యధిక పింఛన్ల మంజూరులో గోరంట్ల మొదటి స్థానంలో ఉండగా అమరాపురం మండలం రెండవ స్థానంలో ఉండి 555 పింఛన్లు మంజూరు అయినట్లు ఆయన పే ర్కొన్నారు. గతంలో పింఛన్ మంజూరు కావాలంటే లబ్ధిదారులు మరణిస్తే తప్పా పింఛన్లు మంజూరు అయ్యేవి కావన్నారు. అయితే జగన్ ప్రభుత్వంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛన్లు అందిస్తున్నామని తెలిపారు. ఈ యేడాది వర్షాలు సమృద్ధిగా రావడంతో అన్ని చెరువులు మరు వ పోయి జలకళ వచ్చిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు హనుమంత రాయ, కెంచెప్ప, కోఆప్షన్ మెంబర్ రసూల్‌బాషా, గగణ, వైకాపా నాయకులు అమ్రీష్‌బాబు, త్రిలోక్‌నాథ్, ఎంపీటీసీ నారాయణగౌడ్, సర్పంచులు తిప్పేస్వామి, జీతేంద్ర, నరసింహప్ప, ఈరన్న సదానందగౌడ్, శివకు మార్, వీరలింగ, ఆలయ కమిటీ చైర్మన్ మంజునాథ్, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో ప్రసగింస్తున్న ఎమ్మెల్యే

తహశీల్దార్ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

తహశీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే : గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండడంతో తహశీల్దార్ కార్యాలయం పెచ్చలూడి నీరు కారు తుండటం ద్వారా కార్యాలయంలో పని చేయటానికి అధికారులు, సిబ్బందికి సరైన వసతి లేదని తహశీల్దార్ సురేష్ కుమార్ ఎమ్మెల్యేకు తెలియ జేయడంతో ఎమ్మెల్యే డా.తిప్పేస్వామి కార్యాలయానికి విచ్చేసి నీరు కారుతున్న పరిస్థితిని పరిశీలించారు. తక్షణం ఇంజనీరింగ్ అధికారులు మరమ్మత్తు పనులు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం నందు జెడ్పీటీసీ, ఎంపీపీ, వైస్ ఎంపీపీలతోపాటు వైకాపా నాయకులు ప్రసాద్,జెకె. నరసింహామూర్తి, కెంచెప్ప, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

అందరి సహకారంతో అనంత నగరాన్ని అభివృద్ధి చేస్తున్నాం

- వెయ్యి కోట్లతో నగరంలో అభివృద్ధి పనులు - అంతర్గత రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నాం - కౌన్సిల్ సమావేశంలో నగర మేయర్ మహ్మద్ వసీం

అనంతపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి కృషిఓ అనంతపురం నగరంలో రూ.1000 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని నగర మేయర్ వసీం పేర్కొన్నారు. అనంతపురం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశాన్ని గురువారం నగర పాలక సంస్థ సమావేశ భవనంలో నగర మేయర్ మహ్మద్ వసీం అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, కమిషనర్ భాగ్యలక్ష్మి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నగర మేయర్ మహ్మద్ వసీం మాట్లాడుతూ.. కౌన్సిల్ సమావేశంలో సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని పేర్కొన్నారు. అదే విధంగా నగరంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో రూ.వెయ్యి కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందన్నారు. ఇప్పటికే గుత్తి రోడ్డు నాలుగు వరుసల రహదారి పనులు పూర్తి చేయడం జరిగిదన్నారు. బళ్లారి బైపాస్ నుంచి నగరం మీదుగా పంగల్ రోడ్డు వరకు నాలుగు వరుసల రహదారి పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. 25 కోట్ల నిధులను నగర అభివృద్ధికి తీసుకురావడం జరిగిందన్నారు. గడపగడపకు కార్యక్రమంలో ప్రజలు తీసుకు వస్తున్న సమస్యల పరిష్కారానికై సచివాలయంకు రూ.20 లక్షలు చొప్పున నిధులు విడుదల అయ్యాయని ఆ నిధులతో సచివాలయాల పరిధిలో సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్వాతం త్ర్య దినోత్సవ 75వ వేడుకలు పురస్కరించుకునినిర్వహిస్తున్న హర్‌ఘర్ తిరంగ్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని జాతీయ జెండాను కౌన్సిల్ సమావేశంలో ప్రతి ఒక్కరూ చేతబూని స్వాతంత్ర్య సాధనకు కృసి చేసిన మహానీయులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మేయర్ వసీం

కౌన్సిల్ సమావేశానికి హాజరైన సిబ్బంది

నష్టపోయిన రైతులందరినీ పరిహారమిచ్చి ఆదుకుంటాం..!

-రాకెట్లలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, ఆర్డీఓ జె.రవీంద్ర
-తెగిపోయిన చెరువు, కుంటలు, నీట మునిగిన పంట పొలాల పరిశీలన

ఉరవకొండ, ఆగస్టు 4 ప్రభాతవార్త

భారీ వర్షానికి చెరువు, కుంటలు తెగిపోయి పంటలు నీట మునిగి నష్టపోయిన రైతులందరినీ ప్రభుత్వం ద్వారా తప్పక ఆదుకుంటామని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, గుంతకల్లు ఆర్డీఓ జె.రవీంద్ర పేర్కొన్నారు. గురువారం వారు మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలో పర్యటించారు. తెగిన చెరువు, కుంటలను నీట మునిగిన పంట పొలాలను పరిశీలించి జరిగిన నష్టంపై బాధిత రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. భారీ వర్షం కారణంగా నష్టపోయిన రైతులు, పశువుల మేత కోల్పోయిన వారికి తగిన పరిహారం అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా కుంటల మరమ్మతులకు అంచనాలు తయారుచేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపు తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డి.శివమ్మ, ఎంపీపీ చందా చంద్రమ్మ, పెన్నహోబిళం దేవస్థానం కమిటీ ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్, మార్కెట్ కమిటీ ఛైర్మె న్ బోయ సుశీలమ్మ, తహశీల్దార్ ఎస్. బ్రహ్మయ్య, డిప్యూటీ తహశీల్దార్ టి.గురుప్రసాద్, మాజీ ఎంపీపీ ఏ.సి.ఎర్రిస్వామి, స్థానిక నాయకులు దెయ్యాల నాగరాజు, ఆమిద్యాల రాజేష్, శ్రీనివాసులు, పెన్నయ్య, రామిరెడ్డి, శీనానాయక్, ఓంప్రకాష్, రారాజు, సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

చెరువుకట్ట తెగి నీరు పారిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, ఆర్డీఓ జె.రవీంద్ర తదితరులు

మౌలిక సదుపాయాల కల్పనకు అత్యధిక ప్రాధాన్యత

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్‌దే..
- అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, ఆగస్టు 4 ప్రభాతవార్త

నగరంలోని అన్ని డివిజన్లలోమౌలిక వసతుల కల్పనకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి పేర్కొన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం సాయంత్రం నగరంలోని 26వ డివిజన్‌లో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి స్థానిక కార్పోరేటర్ మీనాక్షమ్మతోకలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి స్థానికుల నుంచి సమస్యలు అడిగితెలుసుకోవడంతోపాటు ప్రభుత్వం నుంచి ఆయా కుటుంబాలకు అందిన సంక్షేమ పథకాలు వివరిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. పేదలు నివశించే ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ప్రధానంగా రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో నగరాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఇప్పటికే ప్రధాన రహదారుల అభివృద్ధి దాదాపు పూర్తి చేశామని అంతర్గత రహదారుల తోపా టు డ్రైనేజీల ఏర్పాటు చేయనున్నామన్నారు. అర్హత ఉండి ఏ ఒక్కరికీ సంక్షేమ పథకాలు ఆగిపోకూడదన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమని ఆ దిశగా అధికారులు కూడా పని చేయాలని సూచించారు. టిడ్కో గృహాలను సెప్టెంబర్ నుంచి దశల వారీగా లబ్దిదా రులకు అందించనున్నట్లు పేర్కొన్నారు. స్థానికులు తీసు కొచ్చిన సమస్యలను త్వరి తగతిన పరిష్కరించేందుకై అంచనాలు తయారు చేయా లని అధికారులను ఆదే శిం చారు. ప్రజల నుంచి సంక్షేమ పథకాలు అందుతున్నాయని సంతృప్తికర స్థాయిలో సమా ధానాలు వస్తుండటం హర్షనీ యమన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కొగటం విజయభాస్కర్‌రెడ్డి, వాసంతి సాహిత్య, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్‌ఓబిరెడ్డి, కార్పోరేటర్లు సైఫుల్లా బేగ్, సంపంగి రామాంజినేయులు, లీలావతి, నగరాధ్యక్షులు చింతా సోమశేఖర్‌రెడ్డి, మైనార్టీ కార్పోరేషన్ డైరెక్టర్ గౌస్‌బేగ్, ఇషాక్, వైసీపీ నేతలు నాగా ర్జునరెడ్డి, చెన్నారెడ్డి, ఆలమూరు శ్రీనివాస్‌రెడ్డి, కాగజ్‌ఘర్ రిజ్వాన్, ఉమ్మడి మధన్ మోహన్‌రెడ్డి, వెంకటేరెడ్డి, రామకృష్ణ, దాసరి గోవిందు, చంద్రనా యక్, మహిళా విభాగం నగరాధ్యక్షురాలు కృష్ణవేణి, భారతి, అనిత తదితరు లు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత

జగనన్నకు తిరుగు లేదు.. : ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

శింగనమల, ఆగస్టు 4 ప్రభాతవార్త

ఆంధ్రరాష్ట్రంలో జగనన్న సంక్షేమాల బాహుట ఎగురుతున్నంత కాలం వైసీపీకి ఎదురులేదని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని ఆకులేడు గ్రామంలో గడపగడప కార్యక్రమంలో ఆమె ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం నుంచి పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇదే గ్రామంలో యాడికి వెన్నుబి ఇంటికి వెళ్లారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాసిన లేఖను ఆమెకు చూపించారు. అందులో ఆ కుటుంబానికి జగనన్న అందించిన సంక్షేమ పథకాల వివరాలను తెలిపారు. జగనన్న అమ్మఒడి ద్వారా 42వేలు, వైఎస్ఆర్ పింఛన్ కానుక ద్వారా 64వేలు, వైఎస్ఆర్ చేయూత ద్వారా 37,500, ఇంటిస్థలం 2 లక్షలు, మొత్తం 3,43,750 రూపాయలు లబ్ది చేకూరిందని ఆమె వివరించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ. . జగన్న సంక్షేమ పథకాల కారణంగా తమ కుటుంబం ఆర్థిక ఒడిదుడుకుల నుంచి తప్పించుకోగలిగిం దని, ఇప్పుడంతా హాయిగాఉన్నామని వారు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లేకుంటే అప్పుల పాలయ్యేవారమన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు ఎంతో సంతోషంగాఉన్నారని, ఇవి ఓర్చుకోలేని దుష్ట చతుష్టయం లేని సమస్యలు ఉన్నట్లు చూపుతున్నారన్నారు. భోజనమంతా బాగుందంట కానీ చికెన్ పెట్టడం లేదు. అందువల్ల పిల్లల్లో పౌష్టికాహారం సమస్య తలెత్తుతోందని వారు రాస్తున్నారు. మరీ 14 ఏళ్లు ముఖ్యమం త్రిగా చేసినేను సీనియర్ అని చెప్పుకునే చంద్రబాబు అసలు చికెన్ ఎప్పుడైనా పెట్టారని ప్రశ్నించారు. మరి అన్ని ఏళ్లు ఈ దుష్టమీడియా దృష్టికి పాపం చిన్నారుల పౌష్టికాహార సమస్య కనిపించ లేదెందుకు అని ప్రశ్నించారు. ప్రజలకు అంతా తెలుసని సరైన సమయంలో తగిన తీర్పు చెబుతారని తెలిపారు. అదే వారికి గుణపాఠం అవు తుందన్నారు. ఈ కార్యక్రమ ంలో సింగిల్ విండో అధ్ య క్షు లు బొమ్మన శ్రీరామి రెడ్డి, ఎంపిపి యోగేశ్వరి, ఆకులేడు రామచంద్రారెడ్డి, వడ్డే రామాం జినేయు లు, సర్పంచు శుభాషిని, ఎంపిటిసి మురార్జి, మదిరేపల్లి రవీంద్రారెడ్డి, తరిమెల భాస్కర్‌రెడ్డి, తహశీల్దారు ఈశ్వరమ్మ, ఎంపిడిఓ నిర్మలాకుమారి, ఇఓఆర్డి శివనారాయణరెడ్డి, ఏఓ చిన్నమ్మ ఏపిఓ విజయభారతి, ఏపిఎం నారాయణ స్వామి, ఆర్‌డబ్ల్యూ ఎడి శ్రీనివాసులు, ఆ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

అనంతపురం జిల్లా పోలీసు సంక్షేమంలో మరోమైలు రాయి

- జిల్లా పోలీసు పిల్లల కోసం రక్షక్ ప్రీ ప్రైమరీ స్కూల్ ప్రారంభించిన జిల్లా ఎస్పీ - కార్పోరేట్ విద్యా సంస్థలకు ధీటుగా సకల సౌకర్యాలు, సాధనాలు కల్పన - ఉన్నత విద్యా ప్రమాణాలు కల్గి అర్హులైన టీచర్లు, ఆయాలు నియామకం

అనంతపురం క్రైం, ఆగస్టు 4 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నూతనంగా స్థానిక డిటిసిలో ఏర్పాటు చేసిన రక్షక్ ప్రీ ప్రైమరీ స్కూలును ప్రారంభించిన జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగాఎస్పీ మాట్లాడుతూ.. అన్ని దానాల్లోకెళ్లా అన్ని దానం, విద్యా దానాలు గొప్పవి, అందుకే జిల్లా పోలీసు పిల్లలకు మంచి విద్యను అందించేందుకు శ్రీకారం చుట్టామన్నారు.

మంచి క్వాలిఫైడ్ టీచర్లను నియమించాం. ప్రీ ప్రైమరీ విద్య కు ఎలాంటి ఢోకా లేకుండా అన్ని వసతులు కల్పించామన్నారు. తల్లిండ్రులు పిల్లలను సకాలంలో స్కూల్‌కు పంపడం, క్రమశిక్షణతో మెలగడం చేయాలి, స్కూల్ పిల్లలకు యూ నిఫాం ఉంటుంది. జిల్లా పోలీసు పిల్లల సంక్షేమంలో భాగంగా రాష్ట్ర డిజిపి ఉత్తర్వుల మేరకు కె.వి.రాజేంద్రనాథ్‌రెడ్డికి అనంతపురం రేంజ్ డిఐజి ఎం.రవిప్ర కాష్‌కి సహకరించిన జిల్లా కలెక్టర్, డిఇఓ, ఎంఇఓ, ఇతర యంత్రాంగంకు ఎస్పీ కృతజ్ఞతలు తెలి యజేశారు. ఈ స్కూల్‌కు టీచర్లుగా నియమించిన పుష్పలత, శిరీష, స్వప్నలకు ని యామక ఉత్తర్వులు అంద జేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు జె.రామ్మోహన రావు, నాగేంద్రుడు, హను మంతు, డిటిసి డిఎస్పీ ప్రసాదరావు, ట్రాఫిక్ డిఎస్పీ ప్రసా ద్‌రెడ్డి, డిసీఆర్బి సిఐ విశ్వ నాథచౌదరి, డిఇఓ వెంకటస్వామి, ఆర్ఐలు హరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పిల్లల కోసం రక్షక్ ప్రీ ప్రైమరీ స్కూల్‌ను ప్రారంభిస్తున్న ఎస్పీ

సహకార బ్యాంకుల కంప్యూటరీకరణకు సహకరించండి

- మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డిని కోరిన ఎడిసిసి బ్యాంకుచైర్మన్ లిఖిత

అనంతపురం సిటీ, ఆగస్టు 4 ప్రభాతవార్త

సహకార సంఘాల కంప్యూ టీకరణ త్వరితగతిన చేపట్టేం దుకు సహకరించాలని రాష్ట్ర సహకార శాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డిని ఏడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత కోరారు. విజయవాడలో జరిగిన ఆప్కాబ్ 60వ వార్షికోత్సవ వేడుకల్లో ఎడిసిస బ్యాంకు చైర్మన్ లిఖిత హాజరయ్యారు. కార్యక్రమానికి హాజరైన మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డిని చైర్మన్ లిఖిత కలిసి జిల్లాలో ఏడిసిసి బ్యాంకు అభివృద్ధి, సహకార సంఘాల బలోపేతంగురించి చర్చించారు. ఈ సందర్భంగా చైర్మన్ లిఖిత మాట్లాడుతూ.. ఎడిసిసి బ్యాంకుకు రావాల్సిన బకాయిలను సకాలంలో విడుదల చేయాలని ఆమె కోరారు. సహకార సంఘాల కంప్యూటీకరణను త్వరితగతిన చేపట్టాలని, రైతాంగానికి రుణాలు ఇచ్చేందుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందజేయాలని మంత్రిని కోరారు. ఏడిసిసి బ్యాంకులను అన్ని విధాలా ఆదుకోవాలని మంత్రికి విన్నవించారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎడిసిసి బ్యాంకు చైర్మన్ పామిడి వీరాంజినేయులుతోపాటు ఎడిసిసి బ్యాంకు అధికారులు సుఖ్‌దేవ్‌బాబు, దినేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మల్యే తిప్పేస్వామి

పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ తిప్పేస్వామి

గుడిబండ, ఆగస్టు 4 ప్రభాతవార్త

గుడిబండ మండల పరిధిలోని పిసిగిరి గ్రామంలో స్థానిక సర్పంచు డిఎల్ యంజారేగౌడ్ ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే తిప్పేస్వామి మాట్లాడుతూ.. మన రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ఈ పథకాలను అర్హులైన ప్రతి పేదవాడికి అందించడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని సూచించారు. అలాగే నూతనంగా మంజూరైన పింఛన్లు లబ్దిదారులకు అందించారు. అదే విధంగా గత ప్రభుత్వంలో పేదలకు మంజూరు చేయడా నికి నానా ఇబ్బందులు సృష్టించేవారని కానీ ఈ ప్రభుత్వంలో అర్

03ATP04.qxd:03ATP04.qxd 05/08/22 11:24 PM Page 1

ఎంపీ మాధవ్ ఆ వీడియో తనది కాదని నిరూపించుకోవాలి

టిడిపిపై వైసిపి అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలి - టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ఎం.ఎస్. రాజు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త

హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్‌కు సంబంధించి సోషల్ మీడియాలో వచ్చిన నగ్నంగా ఉన్న వీడియో తనది కాదని నిరుపించుకోవాలని టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు పేర్కొన్నారు. గురువారం నగరం లోని మాసినేని గ్రాండులో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడు తూ...ఎంపి గోరంట్ల మాధవ్‌కు సంబంధించిన ఒక వీడియో తనకు కాదని నిరూపించుకోవడానికి టిడిపి నేతలు మార్పింగ్ చేశారని ఆరోపణలు చేస్తున్నారు. తాను బీసీ కావడంతో తనను అణగదోక్కడానికి ఇలా చేస్తున్నారని అంటున్నారన్నారు. అనంతపురం జిల్లా నుంచి చాలా మంచి బీసీ ఎంపిలు ఎంపికైయ్యారని, వారెవ్వరిని టిడిపి అణగదోక్క లేదనే విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. ఆ వీడియో తనది కాదని నిరుపిం చుకోవాలని, అంతే కానీ టిడిపి నాయకులపై ఆరోపణలు చేయడం సరైంది కాదన్నారు. వైసిపికి చెందిన చాలా మంది నాయకుల అసభ్య వీడియోలు భయటకు వచ్చినప్పటికీ ఆ పార్టీ అధినేత ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ఎన్టీఆర్ కుమార్తె మృతిని కూడా వైసిపి ఎంపిలు రాజకీయం చేస్తున్నారన్నారు. ఆస్తి, అధికారం కోసం కన్న తల్లిని, చెల్లిని పార్టీ నుంచి వెల్ల గొట్టిన వ్యక్తి ముఖ్యమంత్రి అని అన్నారు. వైయస్ వివేకానం దా ండ్డి హత్య వెనుక ఎవ్వరు ఉన్నారో కూడా అందరికి తెలుసునన్నారు. వైయస్ భారతి తండ్రి మృతిపై కూడా అనుమానాలున్నాయన్నారు. రక్తచరిత్ర ఎవ్వరిదో అందరికి తెలుసునన్నారు. ఇలాంటి వారు ఎన్టీ ఆర్ కుమార్తె మృతిపై అస త్య ప్రచారం చేయడం దారుణ మన్నారు. అసత్య ప్రచారాలతో అధికారం లోకి వచ్చిన వైసిపి తిరిగి అధికారంలోకి రావడానికి మళ్లీ ప్రయత్నం చేస్తూ టిడిపి నేతలపై అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. తమ తప్పులను కప్పి పుచ్చుకోవడానికి వైసిపి నేతలు టిడిపిపై అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలని హితవు పిలికారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎం.ఎస్.రాజు

యుద్ధప్రాతిపదికన కల్వర్టు పనులు

- పరిశీలించిన ఈఓఆర్‌డి శశికళ, వైసీపీ నేత పెమ్మక చెన్నకేశవరెడ్డి

పామిడి, ఆగస్టు 04 ప్రభాతవార్త

అనునిత్యం రద్దీగా ఉండే పట్టణ ప్రధాన రహదారి కింద ఉన్నటువంటి పెద్దకాలువ కల్వర్టు పనులను గురువారం అధికారులు యుద్ధప్రాతిపదికన చేపట్టారు. దీంతో ట్రాఫిక్ స్తంభించిపోవటంతో ఈఓఆర్‌డి శశికళ, ఎస్ఐ చాంద్‌బాషాలు పట్టణంలో రాకపోకలు సాగిస్తున్న వివిధ ఆర్టీసి డిపోల మేనేజర్లను ఫోన్ ద్వార సంప్రదించి పెద్దకాలువ కల్వర్టు పనులు జరుగుతున్నాయని అందువల్ల బస్సులను బైపాస్ గుండా దారి మళ్ళించి సహకరిం చాలని కోరారు. ప్రస్తుతం ఇక్కడ కురిసిన భారీ వర్షాలతో డ్రైనేజీ కాలువలు అస్తవ్యస్థంగా మారిపోయి అటు వర్షపునీరు ఇటు డ్రైనేజీ కాలువల మురుగు నీరు కలిసిపోయి ఎక్కడికక్కడ నిలిచిపోవటం ద్వార చిన్నపాటి చెరువులను తలఎ స్తున్నాయి. గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి బుధవారం పట్టణం లో పర్యటించి ఆయాప్రాంతాలను పరిశీలించటం సమస్యను పరిష్కరించాలని అక్కడి ప్రజలు కోరటంతో స్పందించిన ఆయన నిలిచిపోయిన నీటిని మోటార్లతో పంపింగ్ చేయించి డ్రైనేజీ కాలువల్లోని నీరంతా ముందుకెళ్ళే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే. ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు పట్టణానికి చెందిన వైసీపీ నాయకులు ఆసిఫ్ ఉదయం నుండే గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి ప్రధాన రహదారి కింద నున్న పెద్దకాలువ కల్వర్టును జేసిబితో ధ్వంసం చేయించి కాలువలోని నీరంతా ముందుకెళ్ళే విధంగా పైపులను వేస్తూ యుద్ధప్రాతిపదిక రోడ్డు మరమ్మత్తు పనులను చేయించారు. కల్వర్టు నిర్మాణ పనులను గుత్తి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మెన్, వైసీపీ ముఖ్యనేత పెమ్మక చెన్నకేశవరెడ్డి, ఈఓఆర్‌డి శశికళ, ఆర్‌అండ్‌బి అధికారులు పరిశీలించారు. అధికారులు, వైసీపీ నేతలు సమన్వయంతో ప్రధాన రహదారి కిందనున్న పెద్దకాలువ కల్వర్టును ధ్వంసం చేయించి మురు గునీరు ముందు కెళ్ళే విధంగా పైపులను వేసి యుద్ధప్రాతిపదక రోడ్డు మరమ్మత్తు పనులను చేయించటం పట్ల పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కల్వర్టు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఈఓఆర్‌డి, వైసీపీ నేతలు

వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు తీసుకోండి - జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి విజ్ఞప్తి

అనంతపురం క్రైం, ఆగస్టు 4 ప్రభాతవార్త

.ప్రస్తుతం జిల్లాలో వర్షాలు విస్తారంగా కురుస్తుండటంతో ప్రజలు అప్రమ త్తంఆ ఉంటూ జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి విజ్ఞప్తి చేశారు. వర్షాలు జోరుగా కురుస్తుండటంతో జిల్లాలోని అక్కడక్కడ కుంటలు, వాగులు, వంక లు, చెరువులు నీటితో నిండటంతోపాటు నదులలో నీరు పొంగి ప్రవహి స్తోం దన్నారు. అటువైపు వెళ్లకూడదన్నారు. జలమయమయ్యే ప్రాం తాలలో కాకుండా సురక్షిత ప్రదేశాలలో ఉండాలన్నారు. వంతెనలు, కాజ్ వేల పై వర్షపు నీరు ప్రవహిస్తున్న సమయంలో అటువైపు ఎవరినీ వెళ్లకుండా బందోబస్తు చేపట్టాలని పోలీసులకు సూచించారు. అదే సమయంలో ప్రత్యా మ్నాయ మార్గాల ద్వారా ట్రాఫిక్ మళ్లించాలన్నారు. విద్యుత్ స్తంభాలు తాకకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యుత్ స్తంభాల సపోర్టు వైర్లు, బిల్డి ంగ్ పైన కరెంటు వైర్లు, బావి దగ్గర కరెంటు తీగలు, భూమికి దగ్గరగా వేలా డే కరెంటు వైర్లకు దూరంగా ఉండాలన్నారు. ఏదైనా ఇబ్బంది కిలిగితే వెంటనే డయల్ 100 లేదా సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

మాట్లాడుతున్న ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

ప్రభుత్వ కళాశాలలో ఘర్‌ఘర్‌కి తిరంగా కార్యక్రమం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త

ప్రభుత్వ కళాశాల (అటానమస్)లో రాజనీతి శాస్త్రం, నెహ్రూ యువ కేంద్రం, జనసే వా సొసైటీ ఆధ్వర ంలో ఘర్ ఘర్‌కీ తిరంగాలో భాగంగా కళాశాల లో విద్యార్థిని, విద్యార్థుల చేత ర్యాలీ, మానవహారంను నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా రాజనీతి శాస్త్రం విభాగ అధిపతి జయలక్ష్మి, నెహ్రూ యువకేంద్రం కో ఆర్డినేటర్ సందీప్‌కుమార్‌లు మాట్లాడుతూ.. భారతీయుల నంతా సమైక్యంగా ఉంచేశక్తి, దేశభక్తిని పెంపొందించే శక్తి మన జాతీయ పతాకానికి ఉందని, ఈ జాతీయ పతాకాన్ని రూపొందించిన ఘనత మన తెలుగు వాడైన పింగళి వెంకయ్య దేనని, జాతీయ పతాకంలో ఉన్న రంగులను మనం స్ఫూ ర్తిగా తీసుకుని ముందుకెళ్లాలని జయలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో జయలక్ష్మి, ఈశ్వర్‌రెడ్డి, సూగప్ప, శ్యామ్‌ప్రసాద్, అచ్చుతానంద, చలపతి, శ్రీధర్, తదితర అధ్యాపక బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ జెండాతో మానవహారం నిర్వహిస్తున్న దృశ్యం

భక్తి శ్రద్ధలతో వరలక్ష్మి పూజ

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త

.స్తానిక కోర్టు రోడ్డులోని శ్రీ చైతన్య పాఠశాలలో ఎజిఎం సుబ్బారెడ్డి ఆధ్వర్యంలోవరలక్ష్మి పూజను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. హిందువుల యొక్క ము ఖ్యమైన పండుగలలో వరలక్ష్మి వ్రతం ఒకటి అని ఈ వ్రతం ఆచరించడం వల్ల లక్ష్మిదేవి కటాక్షం లభిస్తుందని సకల శుభాలు కలుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తబస్సు మ్ కోఆర్డినేటర్లు రాధాకృష్ణనాయుడు, శ్రీనివాసరావు, డీన్లు అప్పలనాయు డు, రిషిబాల, ప్రైమరీ ఇన్‌చార్జ్ ప్రశాంతి, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జ్ భారతి, ఎఓ గోపాల్, విద్యార్థినీ, విద్యార్థులు, అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

ముఖ్యమంత్రి దృష్టికి 4వ తరగతి ఉద్యోగుల సమస్యలు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం, క్యాంపస్‌లో ఉమ్మడి జిల్లాల సాంఘీక సంక్షేమ శాఖ వసతి గృహముల 4వ తరగతి సిబ్బంది సమ స్యలు మీద రాష్ట్ర ముఖ్యమంత్రికి స్పందన ద్వారా విజయవాడ, తాడేపల్లి సిఎం క్యాంపు కార్యాలయంలో మా సమస్యలను పరిస్కరించాలని ఎపి ప్రభుత్వ సాంఘీక సంక్షేమ శాఖ ఎస్సీ, ఎస్టీ, బిసి ఎస్‌డబ్ల్యూఆర్ రెసిడెన్షియ ల్ స్కూల్ మోడల్ స్కూల్, పిహెచ్ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు పలు సమస్యలను వినతి పత్రం ద్వారా వారి ముందు ఉంచినట్లు తెలిపారు.

నూతన వధువరులు నిండు నూరేళ్లు సుఖ సంతోషంగా జీవించాలి - ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి, వైకాపా నాయకులు

అనంతపురం రూరల్, ఆగస్టు 04 ప్రభాతవార్త:

అనంతపురం రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచాయితీ,రాష్ట్ర బిసి నాయకుడుధనుంజయ యాదవ్ సోదరుడు నాగరాజు కుమారై వివాహానికి రాప్తాడు ఎమ్మెల్యే తోపు దుర్తి ప్రకాష్‌రెడ్డి,సినియర్ నాయ కుడు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి, నియోజక వర్గంలోని ఎంపిపిలు, జెడ్‌పిటిసిలు, మండల కన్వీనర్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు,నాయకులు వివిధ గ్రామాల కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు హజరై నూతన వదువరులు నిండు నూరేళ్లు సుఖ సంతోషాతో జీవించాలని ఆశీర్వదించారు.

నూతన వధువరులతో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి, వైకాపా నాయకులు

ఎస్కేయూ బిఇడి కాలేజ్ అనుమతికి సత్వర చర్యలు తీసుకోండి - ఎఐఎస్ఎ నాయకులు

ఎస్కేయూ, ఆగస్టు 4 ప్రభాతవార్త

ఎస్కేయూనివర్సిటీలో అనేక మంది విద్యార్థులకు బాసటగా నిలుస్తున్న టువంటి బిఇడి కాలేజ్ రానున్న రోజుల్లో విద్యార్థులకు దూరమయ్యే స్థితిలో ఉన్నదని రాష్ట్ర ఏఐఎస్ ఎఅధ్యక్షులు వేమన పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం నిరసన కార్యక్రమాన్ని తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గతంలో ఏ విధంగా అయితే అధికారుల నిర్లక్ష్యం కారణంగా దూర విద్య కేంద్రంను నిర్వీర్యం చేసినట్టే బిఇడి కళాశాలకు అర్హత లేని ప్రిన్సిపాల్‌ని నియ మించి బిఇడి కళా శాలను నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఏఐఎస్ఎ రాష్ట్ర నాయకులు, ఎస్కేయూ కమిటీ అధ్యక్ష, కార్యదర్శి రవికుమార్, మారెన్న, రాజు నాయక్‌లు మాట్లాడుతూ.. బిఇడి కళాశాలకు అర్హత కలిగిన ప్రిన్సిపాల్, అధ్యాపకులు లేకపోవడం వల్లనే కళాశాల నిర్వహణకు అడ్డంకులు ఎదురవుతున్నాయని, అలాగే వర్సిటీ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే బిఇడి కళాశాల నిర్వీర్యం అవుతుందని పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో హరి కృష్ణ, వంశీ, గురుమల్లేష్, కేశవ్, సురేష్‌లు పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న ఏఐఎస్ఎ నాయకులు

సిడిపిఓస్, ఎసిడిపిఓస్, సూపర్‌వైజర్స్‌కి అవగాహన సదస్సు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త

మహిళా ప్రాంగణంలో ప్రాజెక్టు డైరెక్టర్ వారి ఆధ్వర్యంలో నోడల్ ఆఫీసర్స్‌చే మండలానికి ఒకరు చొప్పున సిడిపిఓస్, ఎసిడిపిఓస్, సూపర్‌వైజర్స్‌కి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పెరుగుల పర్యవేక్షణ, ఇసిసిఇ ప్రీ స్కూల్ కార్యక్రమాలు, సివిల్ వర్క్స్, కిషోరబలికలు, గర్భిణులలో రక్తహీనత నివారించడం కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం తదితరాలపై అవగాహన కల్పించారు.

గ్రామీణ పేదల హక్కులు,సమస్యలు పరిష్కారించాలి సి.పి.ఐ పార్టీ నాయకులను హౌస్ అరెస్టు చేసిన పోలీసులు

ఆత్మకూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త

దేశంలో సామాన్య ప్రజలకు గూడు, తిండి, విద్య,వైద్యం వంటివి కనీస అవసరాలు, ఇవి కూడా లేక దేశంలో అనేక లక్షల మంది ప్రజలు ఉన్నారని పేద ప్రజల సమస్యలు,హక్కులును తీర్చే భాధ్యత పాలకపై ఉందని మండల సిపిఐ పార్టీ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ దేశంలో 70 కోట్లు మంది పేదలు మూడు పూటలా తిండిలేక పస్తులతో జీవిస్తున్నారన్నారు.గ్రామీణ గ్రామీణ ప్రాంతాల్లో నిరక్ష రాస్యులు,60శాతం మందికి సెంటు భూమి లేదని,35 శాతం మందికి సొంత ఇల్లు లేదని,70 శాతం మంది ప్రజలకు సురక్షతమైన మంచినీరు అందక రోగాల బారిన పడుతున్నారు. అతి వృష్టి,అనావృష్టి వల్ల ఏటా లక్షలాది మంది ఆకలితో చనిపోతున్నారుని ఆవేదనవ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు పనిచేయుటకు పనిలేక 20 కోట్ల మంది వలసలు పోతూ జీవనం సాగిస్తున్నారన్నారు.1979 సం, భూసీలింగ్ చట్టాన్ని,పేదలకు అండగా ఉన్న 9/77 చట్టాన్ని కేంద్ర, రాష్ట్రా ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని మండి పడ్డారు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పేదల ప్రజల సమస్యలను తీర్చలని కోరుతూ గురువారం కలెక్టర్ ఆఫీ సువద్ద ధర్నా కార్యక్ర మానికి వెళ్ళుతున్న సిపిఐ పార్టీ నాయకులను స్థానిక యస్ఐ శ్రీనివాసులు హౌస్‌అరెస్టు చేశారని మండిపడ్డారు. హౌసు అరెస్టు చేయడం బాధకరం మని, వచ్చే ఎన్నికల్లో రెండు ప్రభుత్వాలకు ప్రజలు తగిన గుణపాఠం చెపుతారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యలు బండారు శివ,సిపిఐ మండల నాయకులు పాల్గొన్నారు.

సిపిఐ మండల నాయకులను హౌస్‌అరెస్టు చేసిన పోలీసులు

భారీ వర్షానికి దెబ్బతిన్న టమోట,మిరప,చిక్కుడు పంటలు

ఆత్మకూరులో భారీ వర్షం-పలు గ్రామాలకు రాకపోకలకు అంతరాయం

ఆత్మకూరు ఆగష్టు 4 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా మం గళవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు పలు పంటలు నీటి మునిగాయి. వాగులు వంకలు ఉధృతంగా ప్రవహించాయి. ఆత్మ కూరులోని తలుపూరు గ్రామ మధ్యలో వెళ్ళె వంక,కూడేరు వెళ్ళె రహదారిలో వంక ఉధృతంగా ప్రవహించడంతో కొంతసేపు రాకపోకలకు అంతరా యం ఏర్పడింది. మండలంలో కురిసిన భారీ వర్షానికి ఆత్మకూరు చెందిన రైతు చిన్న కొండారెడ్డి,కొత్తపల్లికి చెందిన జోజిరెడ్డి,పలువురుకి చెందిన రైతు ల టమెట,చిక్కుడు,మిరప,పంటలు నీట మునిగి తీవ్ర నష్టాన్ని మిగిల్చిందని ఆవేదన వ్యక్తంచేశారు.అప్పులు చేసి పంటలు సాగుచేస్తే వాన నీట ప్రవా హలను తోటలను ముంచెత్తుతుండంతో రైతులరోదన వర్ణనీతంగా ఉంది. ఇల్లాంటి భారీ వర్షాలు ఆగష్టులో రావడం చాలా అరుదని,గత రెండేళ్ళుగా వానలు రైతులను కోలుకోలేని దెబ్బ తీస్తున్నాయని పలువురు వాపోతున్నా రు.ఈ వానలు ఇలాగే వస్తుంటే ఈ ఏడాది కూడా పంటలు పండుతాయో, లేదని ఆవేదన వ్యక్తచేస్తు న్నారు. వర్షానికి దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవ్వాలని పలువురు రైతులు కోరారు,

దెబ్బతిన్న పంటలును చూపుతున్న రైతులు

నారా లోకేష్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

- అనంతపురం టిడిపి అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి

శింగనమల, ఆగస్టు 4 ప్రభాతవార్త

నారా లోకేష్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శింగనమల పోలీస్ స్టేషన్‌లో అనంతపురం టిడిపి అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి ఆధ్వ ర్యంలో గురువారం ఫిర్యాదు చేశారు. రాష్ట్ర తెలుగు దేశం పార్టీ ఆదేశాల మేరకు నారా లోకేష్‌పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా జిల్లా పార్టీ అధ్యక్షులు కాలవ శ్రీనివా సులు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంఎస్.రాజు, నియజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరస నాయడు, ముంటిమడుగు కేశవరెడ్డి ఆదేశాల ప్రకారం ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందిన నందమూరి తారక రామారావు 4వకుమార్తె కంఠమనేని ఉమా మహేశ్వరి మృతికి వారి కుటుంబ సభ్యులే కారణ మని, అనుచిత వ్యాఖ్యలు, పోస్టింగ్‌లు చేసిన వైసీపీ సోషియల్ మీడియి ఇన్‌చార్జ్ గుర్రంపాటి దేవేం దర్‌రెడ్డిపై అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సాకే అనిల్‌కుమార్ ఆధ్వ ర్యంలో శింగనమల పోలీస్‌స్టేషన్‌లో ఎఎస్ఐ చిదంబరప్పకు ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సాధారణ మృతికి ఇలాంటి వ్యక్తి గత దూషణలు చేయడం రాజకీయాల్లో ఏ మాత్రం సబబు కాదని, వ్యక్తిగత పోస్టింగ్‌లు చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఇలా రెచ్చగొట్టే మాటలు మానకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటు ందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శివాజీ, పెద్ద నాగముని, చెండ్రాయుడు, కోయగూర పెద్దన్న, చిన్న పెద్దన్న, సురేంద్ర యాదవ్, నరసింహా, చిరంజీవి, శంకర్, వీరనారా యణ, ఫకృద్దీన్, ఎరిస్వా మి, హరి, సుధాకర్, అంజి, సంజీవరెడ్డికుమార్, సాయి నాథ్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎఎస్ఐకి ఫిర్యాదు అందిస్తున్న టీడీపీ నేతలు

చేనేత కార్మికుల ర్యాలీని విజయవంతం చేయండి

- చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి పామిశెట్టి మధు

శింగనమల, ఆగస్టు 4 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు 7వ తేదిన జిల్లా కేంద్రంలో చేనేతల దినోత్సవ సందర్భంగా చేనేత ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఈ ర్యాలీకి జిల్లాలోని చేనేత కార్మి కులు పెద్ద ఎత్తున తరలి రావాల ని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పామిశెట్టి మధు పేర్కొన్నారు. గురువారం ఆయన మండల పరిధిలోని ఆకులేడు, శింగనమల, సలకం చెరువు గ్రామాల్లో శింగనమల మండల అధ్యక్షులు నారాయణ స్వామి, ప్రధాన కార్యదర్శి నేసే మధు లతో కలిసి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లా డుతూ.. చేనేత వృత్తి కుల మత బేదాలు లేకుండా కొన్ని లక్షల కుటుంబాలకు జీవనాధారంగా ఉందని, ఈ వృత్తిని భవిష్యత్తులో కూడా కాపాడు కోవాల్సిన బాధ్యత మన చేతుల్లో ఉందన్నారు. ఆగస్టు 7వ తేదిన చేనేత కార్మికులంతా ఒక పండుగలా జరుపుకుందామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దబాబు, భాస్కర్, రాధాకృష్ణ, గురు, వాసు, నరసయ్య, మహిళా చేనేత కార్మికులు ఈశ్వరమ్మ, రమాదేవి, తులసమ్మ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను అందిస్తున్న చేనేత కార్మిక సంఘం నేతలు

ఆలూరి విరాట్ జన్మదినం సందర్భంగా ఎఎన్ఎంలకు బహుమతులు ప్రధానం

శింగనమల, ఆగస్టు 4 ప్రభాతవార్త

ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, రాష్ట్ర పాఠశాల విద్యా నియంత్రణ పర్య వేక్షణ కమిషన్ సిఇఓ ఆలూరు సాంబశివారెడ్డి దంపతుల కుమారుడు ఆలూ రు విరాట్ పుట్టిన రోజు సందర్భంగాఎప్పటి లాగే ఆలూరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం వద్ద మండల వ్యాప్తంగా పని చేస్తున్న ఎఎన్ఎంలకు ఎంపిపి యోగేశ్వరి బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ.. కరోనా కష్ట కా లంలో శింగనమల మండలంలో విధులను నిర్వర్తిం చిన ఎఎన్ఎంలను గుర్తి ంచి మొత్తం 24 మంది ఎఎన్ఎంలకు బహుమ తులు అందజేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నిర్మలా కుమారి, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

ఎఎన్ఎంలకు బహుమతులు అందిస్తున్న ఎంపిపి యోగేశ్వరి

దళితులను దూషించిన వారిపై చర్యలు తీసుకోండి

- దళిత సంఘం నాయకులు వెంకట నారాయణ

శింగనమల, ఆగస్టు 4 ప్రభాతవార్త

మండల పరిధిలోని నిదన వాడ గ్రామంలో దళితులను దూషించిన వారిపై చర్యలు తీసు కోవాలని దళిత సంఘం నాయ కులు వెంకటనారాయణ పేర్కొ న్నారు. గురువారం మండల కేంద్రంలోని రామస్వామి దేవాల యం లో నిర్వహించిన పత్రికా సమావేశంలో వారు మాట్లాడుతూ.. గత నెలలో నిదనవాడ గ్రామంలో సీతారాముల దేవాలయం భూ వివాదంలో గ్రామానికి చెందిన ఎంపిటిసి సునీత భర్త రామాంజినేయులును పెద్ద మనుషిగా గ్రామస్తులు పిలవడంతో వెళ్లాడు, అయితే అప్పుడు గ్రామానికి చెందిన వ్యక్తి రామాంజినేయులును కులం పేరుతో దూషించాడని గత నెలలోనే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి 20 రోజులు పైగా అవుతున్నా ఇంత వరకు సదరు వ్యక్తిపై తదుపరి చర్యలు తీసుకోలేదని, వెంటనే ఉన్న తాధి, కారులు స్పందించి కులం పేరుతో దూషించిన వ్యక్తిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

పత్రికా సమావేశంలో మాట్లాడుతున్న దళిత సంఘం నేతలు

ప్రమాద బాధితునికి రూ.1.20లక్షల సాయం

అనంతపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త బ్యూరో

నగరంలోని 41వ డివిజన్‌కు చెందిన నాగేంద్ర అనే వడ్డెర కార్మికుడు ఇటీవల క్వారీలో ప్రమాద వశాత్తు జరిగిన ప్రమాదంలో తన రెండు కాళ్లు విరిగి పోయాయి. ఈ విషయం తెలుసుకున్న శ్రీ వేంకటరమణ బోర్‌వెల్స్ అసోషియేషన్స్ వారు గురువారం బాధితకుటుంబాన్ని పరామర్శించారు. బాధితుని వైద్య ఖర్చుల నిమిత్తం అసోషియేషణ్ తరుపున రూ.1.20 లక్షల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా అసోషియేషన అధ్యక్ష, ఉపాధ్యక్షులు పెద్ద మారెప్ప, దళవాయి వెంకట నారాయణలు మాట్లాడుతూ.. వడ్డెర కార్మి కులకు ఏదైనా ప్రమాదం జరిగి నా, మరణం సంభవించినా తమ అసోషియే షణ్ తరుపున సహకారాన్ని అందిస్తూ వస్తున్నామన్నారు. కుల వవృత్తినే నమ్ముకుని జీవిస్తున్న వడ్డెర్లకు ప్రభుత్వం ఆర్థిక చేయూత అందించి ఆదుకో వాలన్నారు. ప్రమాదాల్లో ఇంటి పెద్దను కోల్పోయినా, వికలత్వం వచ్చినా ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియో అందించాలని డిమాండ్ చేశారు. బాధిత నాగేంద్ర కుటుంబానికి కూడా ప్రభుత్వం రూ.10లక్షలు ఇవ్వాలన్నారు. అలాగే ఉమ్మడి జిల్లాలో అత్యది కంగా ఉన్న వడ్డెర్లకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలన్నారు. హాస్టల్ వసతి కల్పించాలన్నారు. క్వారీల్లోనూ, ఇరిగేషన్ పనుల్లోనూ 20 శా తం వడ్డెర్లకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్య దర్శి కదిరప్ప, సహాయ కార్యదర్శి వెంకటేష , కోశాధికారులు కుమార్, బాల అంకన్న, మెంబర్లు కిశోర్, చంద్ర, రాము, శివ, వెంకటరాముడు, గోవిందు, చిన్న వెంకటరాముడు, రాజు, హరికృష్ణ, మంత్రాలయం వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

ప్రేమ కోసం బిటెక్ ఎస్కేయూ విద్యార్థుల ఘర్షణ

విద్యార్థులతో పోలీసులు ప్రశ్నిస్తున్న దృ

పంచాయతీకు పట్టని రోడ్డు పక్కన స్థలాల ఆక్రమణలు..!

-మటన్ మార్కెట్ పక్కన లత్తవరం రోడ్డులో ఏర్పాటవుతున్న బంకులు

మటన్ మార్కెట్ ప్రాంతం లత్తవరం రోడ్డు ప్రక్కన ఖాళీ స్థలాన్ని ఆక్రమించుకొని బంకులు ఏర్పాటు చేసుకొంటున్న దృశ్యాలు

ఉరవకొండ, ఆగస్టు 4 ప్రభాతవార్త : పట్టణంలోని మటన్, చికెన్ మార్కెట్ వద్ద లత్తవరం రోడ్డులో పంచాయతీ ఆధీనంలోని ఖాళీ స్థలాలు ఆక్రమణకు గురవుతున్నా మేజర్ గ్రామ పంచాయతీ చూసీ చూడనట్లు వ్యవహరిస్తుండటం విమర్శలకు తావిస్తోంది. పంచాయతీ క్వార్టర్స్‌లోని విలువైన ఖాళీ స్థలాన్ని ఇదివరకే రాజకీయ పలుకుబడి కల్గిన కొందరు స్థలాలను ఆక్రమించుకొని షెడ్లు వేసుకోగా వాటిని తొలగించే ప్రయత్నాలు జరుగకపోవడంతో దాన్ని ఆసరాగా తీసుకున్న మరికొందరు ప్రధాన రోడ్డులో మురుగునీటి కాలువను సైతం వదలకుండా ఒక్కొక్కటిగా బంకులను ఏర్పాటు చేసుకొంటున్నారు. గత రెండు మూడు రోజులుగా అంగులం కూడా ఖాళీ స్థలం మిగలకుండా కొందరు ఈ స్థలం మాదంటూ బండలు పాతుకొని హద్దులు ఏర్పాటు చేసుకొంటున్నా ఇదేమని ప్రశ్నించేవారే కరువయ్యారు. పంచాయతీ క్వార్టర్స్ పక్కన ఖాళీ స్థలాల ఆక్రమణలు ప్రారంభమైనపుడే వాటిని నియంత్రించి ఉంటే ఇప్పుడు రోడ్డు పక్కన ఖాళీ స్థలాలను ఆక్రమించుకునే సాహసం ఎవ్వరూ చేసేవారు కారని స్థానికులు చెబుతున్నారు. రోడ్డు పక్కన బంకులు ఏర్పాటైతే రోడ్డు కుచించుకొనిపోయి పెద్ద వాహనాల రాకపోకలకు వీలు లేకుండా పోతుందని స్పష్టమౌతోంది. పంచాయతీ క్వార్టర్స్‌లో స్థలాలు ఆక్రమించుకొని ఏర్పాటు చేసుకున్న షెడ్లను, రోడ్డు పక్కన ఖాళీ స్థలాల్లో ఒక్కొక్కటిగా ఏర్పాటవుతున్న బంకులను తొలగించడానికి ఇప్పటికైనా చొరవ చూపుతారో లేదో వేచి చూడాల్సి ఉంది.

ఉరవకొండలో కొలువుదీరిన పీర్లు

- కోలాహలంగా జరుగుతున్న పండుగ

ఉరవకొండ, ఆగస్టు 4 ప్రభాతవార్త : మత సామరస్యానికి ప్రతీకగా హిందూ ముస్లీంలు సంయుక్తంగా జరుపుకునే మోహర్రం వేడుకల్లో భాగంగా 5వ సరిగెత్తు గురువారం తెల్లవారుజామున పీర్లు కొలువుదీరాయి. 10 రోజులపాటు సాగే పండుగ వేడుకల్లో భాగంగా తెల్లవారు జామున పీర్ల చావిళ్లలోని పెట్టెల్లో భద్రపర్చిన పీర్లను శుభ్రంచేసి సవారీలు కట్టి కొలువుదీర్చి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వేడుకల్లో భాగంగా ఈనెల 7వ తేదీన ఆదివారం చిన్న సరిగెత్తు, 8వ తేదీన సోమవారం పెద్ద సరిగెత్తు, 9న మంగళవారం తెల్లవారుజామున అగ్నిగుండ ప్రవేశం అనంతరం సాయంత్రం పీర్ల జలధి కార్యక్రమం జరుగనుంది.

కొలువుదీరిన పెద్ద లాలుస్వామి పీర్లు

గూగూడు కుళ్లాయిస్వామి బ్రహ్మోత్సవాలకు 6 బస్సులు

-ఉరవకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ సి.బాలాజీ దయాల్

ఉరవకొండ, ఆగస్టు 4 ప్రభాతవార్త : నార్పల మండలంలోని గూగూడు లో వెలసిన కుళ్లాయిస్వామి బ్రహ్మోత్సవాలకు వివిద ప్రాంతాల నుండి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఉరవకొండ ఆర్టీసీ డిపో నుండి 6 బస్సులను గూగూడుకు పంపుతున్నట్లు స్థానిక డిపో మేనేజర్ సి.బాలాజీ దయాల్ తెలిపారు. జిల్లా కలెక్టర్ సూచనలు, గూగూడు దేవస్థానం కార్యనిర్వహణ అధికారి విజ్ఞాపన మేరకు ఈ చర్యలు తీసుకోవడం జరిగిందని వివరించారు.

చిన్నముష్టూరు గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు

-గ్రామంలో పర్యటించి సమస్యలు తెలుసుకున్న సర్పంచ్, అధికారులు

ఉరవకొండ, ఆగస్టు 4 ప్రభాత వార్త : ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలో గురువారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం జరిగింది. గ్రామ సర్పంచ్ రామాంజినేయులు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి ఎ.వి.రమణకుమార్ బృందం గ్రామంలో పర్యటించి సమస్యలపై ఆరా తీయడమే కాకుండా పారిశుద్ధ్య కార్మికులచే నీరు నిలబడిన చోట బ్లీచింగ్ పౌడర్ చల్లించి, మురుగునీటి గుంటల్లో ఆయిల్ బాల్స్ వేయించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం మనం దరి బాధ్యతని ప్రతిఒక్కరూ గుర్తించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఓ గోపాల్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఓంప్రకాష్, వెల్ఫేర్ అసిస్టెంట్ దుర్గాప్రసాద్, సచివాలయ కార్యదర్శి రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మురికినీటిలో ఆయిల్ బాల్స్ వేస్తున్న దృశ్యం

వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో దేశభక్తి గీతాలాపన

-ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం

ఉరవకొండ, ఆగస్టు 4 ప్రభాతవార్త : పట్టణంలోని వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులు ఆలపించిన దేశభక్తి గీతాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో ఉరవకొండ అర్బన్ సీఐ వి.హరినాథ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. నాటి స్వాతంత్ర్య పోరాటాన్ని, మహనీయులు, దేశభక్తులను త్యాగాలను కీర్తిస్తూ ఆలపించిన వివిధ గేయాలు ఆలోచింపజేశాయి. దేశం మనకు ఏమిచ్చిందని ప్రశ్నించకుండా దేశానికి మనం ఏమిచ్చామని ప్రతిఒక్కరూ ఆలోచించి దేశ సేవ చేయాలని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ నాగరత్న, హెచ్ఎం రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో దేశభక్తి గీతాలు ఆలపిస్తున్న విద్యార్థులు

సెల్‌ఫోన్ పేరుతో పింఛన్ దారుల వద్ద 200 వసూలు చేసిన వాలెంటీర్

బొమ్మనహాళ్, ఆగస్టు 4 ప్రభాతవార్త

మండల పరిధిలోని దేవగిరి క్రాస్‌లో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వృద్ధాప్య పెన్షన్లు, అంగవైకల్య పెన్షన్లు, బుద్ధిమాంధ్యం గల వారికి అందిస్తున్న పింఛన్లను వాలెంటీర్ 24 మంది పింఛన్ దారుల వద్ద ఒక్కొక్కరి వద్ద 200 రూపాయలు వసూలు చేసినట్లు పింఛన్ లబ్దిదారులు విజయలక్ష్మి తెలిపారు. వారు వాలెంటీర్‌ను ప్రశ్నించగా వాలెంటీర్ సమాధానం చెబుతూ నా సెల్ ఫోన్ పోయింది, సెల్‌ఫోన్ కొనడానికి ప్రతి ఒక్కరి నుంచి 200 తగ్గించి పింఛన్ ఇచ్చినట్లు తెలిపిందన్నారు. పై విషయమై ఎంపిడిఓ షకీలాబేగంను వివరణ కోరగా వసూలు చేసిన మొత్తాన్ని పిఛన్ దారులకు వెనక్కి ఇవ్వాలని ఆదేశించినట్లు ఆమె తెలిపారు.

జాతీయ రహదారి దుస్థితి తెలియజేయడానికి సీపీఐ వినూత్న నిరసన

-కె.కె.ఫిలింగ్ స్టేషన్‌వద్ద మురికి, వర్షపునీటి నిల్వలో వరినాట్లు

మురికినీరు, వర్షపునీరు నిల్చున్నచోట వరినాట్లు వేసి వినూత్నంగా నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

ఉరవకొండ, ఆగస్టు 4 ప్రభాతవార్త : ఉరవకొండ పట్టణ బైపాస్ అనంతపురం -బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారి దుస్థితిని తెలియజేయడానికిగాను సీపీఐ పార్టీ వినూత్నంగా నిరసన తెలిపింది. స్థానిక కె.కె.ఫిల్లింగ్ స్టేషన్ ముందు వైపున గత కొన్ని నెలలుగా మురికినీరు, వర్షపునీరు చెరువును తలపించేలా నిలబడి భరించలేని దుర్వాసన వెదజల్లుతూ దోమల వ్యాప్తితో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నా మేజర్ గ్రామ పంచాయతీ, ఆర్అండ్‌బీ, హైవే అధికారులు పట్టించుకోకపోవడాన్ని నిరశిస్తూ గురువారం నీటి మడుగులో వరినాట్లు వేసి అధికారుల బాధ్యతా రాహిత్యాన్ని ఎండగట్టా రు. ఈ సందర్భంగా సీపీఐ తాలుకా కార్యదర్శి జె.మల్లికార్జున, జి.వన్నూరు సాబ్, జిల్లా నాయకులు చిన్నరాయుడు, మండల కార్యదర్శి తలారి మల్లి, రైతు సంఘం నాయకులు మల్లికార్జున తదితరులు మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా మరికి, వర్షపునీటి మడుగుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, నీటిలో విష టీకాలు జీవిస్తున్నాయంటే పరిస్థితి ఎంత దిగజారిందో తెలియచేసి అధికారులకు కనువిప్పు కల్పించడానికే ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికైనా మేజర్ పంచాయతీ, హైవే, ఆర్అండ్‌బీ అధికారులు ఒకరిపై ఒకరి చెప్పుకోకుండా ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గన్నే మల్లేసి, సుంకరాజు, సుమంత్, రాజు, మహిళా సమాఖ్య నాయకులు నూర్జహాన్, వన్నూరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండలో నేడు కృతజ్ఞత సభ, మెగా రక్తదాన శిబిరం

-ముద్ర అగ్రికల్చర్, స్కిల్ డెవలప్‌మెంట్ మల్టీ స్టేట్ కో ఆపరేటివ్ సొసైటీ చైర్మెన్ తిప్పినేని రామదాసప్పనాయుడు

ఉరవకొండ, ఆగస్టు 4 ప్రభాతవార్త : పేద గిరిజన మహిళ ద్రౌపది ముర్మును భారత రాష్ట్రపతిగా ఎంపిక చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీ, ఎన్నిక కావడానికి సహకరించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిలకు ధన్యవాదాలు తెలియజేయడానికిగాను ఈనెల 5వ తేదీన శుక్రవారం (నేడు) ఉరవకొండ పట్టణంలోని బళ్లారి రోడ్డు పక్కనగల శ్రీకృష్ణ మందిరంలో ఉదయం 10.30 గంటలకు కృతజ్ఞత సభ, మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుందని ముద్ర అగ్రికల్చర్, స్కిల్ డెవలప్‌మెంట్ మల్టీ స్టేట్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ చైర్మెన్, మోదీ అభిమాన సంఘం అధ్యక్షులు తిప్పినేని రామదాసప్పనాయుడు తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి కె.వి.ఉషశ్రీ చరణ్, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, అనంతపురం అర్బన్, రాప్తాడు, గుంతకల్లు, తాడిపత్రి ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, వై.వెంకటామిరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరుకానుండగా మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి జ్యోతి ప్రజ్వళన చేస్తారన్నారు. కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ మీనుగ లలిత, రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్ పర్సన్ కాపు భారతి, బీజేపీ జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, రాయలసీమ పట్టభద్రుల ఎంఎల్‌సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రనాథ్‌రెడ్డిలు విశిష్ట అతిథులుగా హాజరవుతారని కార్యక్రమంలో దిశ డీఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, ఆదర్శ రైతు నెట్టెం వెంకటరమణలను సత్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ ముద్ర బ్రాంచ్ మేనేజర్ మెగావత్ రమేష్‌నాయక్, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ ముత్తులూరు అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

జలకళతో మండ్లి చెరువు

- ఆయకట్టు రైతులకు నిరాశ -ఎటుచూసిన కంపచెట్ల మయం

పరవళ్ళు తొక్కుతున్న గౌరమ్మ వంక

కుందుర్పి, ఆగస్టు, 4 ప్రభాతవార్త : ప్రకృతి కరుణించింది మండ్లి చెఱువు జలకళతో తొణికిసలాడుతూ కుందుర్పి రైతాంగాన్ని వుత్తేజానికి గురిచేస్తూ, ఆనందం పొంగి పొర్లిలిన,తమ భూములు పంటలకు నోచుకొకపోవడం బాధకరమని ఎటుచూసిన తమ భూములో కంపచెట్లతో నిండి పోయావని సాగుచెయ్యడానికి వీలుకావడంలేదని ప్రభాతవార్తతో రైతులు అవేదన వ్యత్తపరిచారు. మండ్లి చెఱువులో సంపూర్ణంగా జలకళ తొణికిసలాడక దాదాపు ఐదు దశాబ్దాలు కావస్తుందని గ్రామ పెద్దలు తెలుపు తన్నారు. గౌరమ్మవంక ఉగ్రరూపందాల్చడంతో ,పరవళ ్ళ త్రొక్కుతూ చెఱువును విశాలంగా జలంతో నింపి జనాకాకర్షనతో నింపింది.ఉరుములు మెరుపులుతో కూడినభారీ వర్షం రావడంతో 2 కోళ్ళ ఫారం షెడ్లలో దాదాపు 15000 వేలు కోళ్ళ జలమయం కావడం రైతులు దుఃఖసాగరంలో మునిగారు. ఉపాధి హామీపథకం క్రిందచేపట్టిన పనులు చెక్‌డ్యాములు,ఫారం ఫాడులు దగ్గఅవుట్ ఫాండ్సు,ఫీల్డు ట్రెంచులు,భూగర్భ జలలా అభివృద్ధికి దోహద పడే, అనేక పనులకు సంబందించి భారీగా పడినవర్షం, రైతాంగానికి ఊపిరినిచ్చింది అనడం సందేహంలేదు.ఉపాది పనులపట్ల హర్షం వ్యక్తం పరిచారు. చెఱువుకు గండిపడినది అని సమాచారం తెలుసుకున్న వెంటనే గ్రామసర ్పంచ్ మారుతేశ్వరిరామూర్తి గ్రామంలోని యూత్‌ను ప్రోగుచేసి ట్రాక్టలో ఇసుక బస్తాలతో వెళి ్ళ చెఱులో నీరు వృతాకాకుండా సంరక్షణ చేయించగల్గే ప్రయత్నంలో కొనసాగు తుండగా గ్రామస్తులు అతనికి ఉన్నభాద్యతపట్ల,ప్రతమపొరునిగా.. .కృతజ్ఞత తెలిపారు.మండ్లి చెఱువులో జలకళచూడడానికి గ్రామ ప్రజలు తండోప తండంభులుగా వెళ ్ళతున్నారు..

కైరేవు గ్రామం నడి బొడ్డునగల దేవాలయంలో చోరీ..!

హుండీలను పగలగొట్టిన దృశ్యాలు

శెట్టూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త : మండలంలోని కైరేవు గ్రామం నడి బొడ్డున ఉన్నటువంటి ఓబుల దేవర, బొమ్మదేవర, ఆలయాల్లో నిన్నటి రోజున రాత్రి సమయంలో దేవాలయం ముందు భాగమున ఉన్నటువంటి హుండీలను పగటగొట్టి అందులో ఉన్నటువంటి సొత్తును దోచుకెళ్లారు. గ్రామం నడి బొడ్డున ఉన్నటువంటి దేవస్థానంలో ఇలాంటి చోరీ జరగడం గ్రామస్తులు బెంబేలెత్తిపోతున్నారు. దేవాలయంలో సిసి కెమెరాలు ఉన్నప్పటికీ దాని వైర్లు కత్తిరించి మరీ ఈ గొందతనానికి పాల్పడ్డారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

హెచ్ఎల్‌సి కాలువలో వ్యక్తి గల్లంతు

బొమ్మనహాళ్, ఆగస్టు 4 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని మారుతి నగర్‌కు చెందిన డ్రైవర్ బోయ లక్ష్మన్న (36) గురువారం ప్రమాద వశాత్తు హెచ్ఎల్‌సీ కాలువలో పడి కొట్టుకుని పోయాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడు గురువారం బళ్లారికి డ్రైవర్ పనికి వెళ్లి తిరిగు ప్రయాణంలో స్నానం చేయడానికి హెచ్ఎల్‌సీ కాలువ వద్దకు వెళ్లి కాలుజారి కొట్టుకుని పోయినట్లు వారు తెలిపారు. మృతుడికి భార్య, 5 సంవత్సరాల కుమారుడు ఉన్నట్లు స్థానికులు తెలిపారు. కాలు జారి పడిన వ్యక్తికోసం కుటుంబ సభ్యులు, బంధువులు కాలువలో వెతకడానికి తీవ్ర ప్రయత్నం చేశారు. పై విషయమై విఆర్ఓ పర్వీన్, విఆర్ఎ మృతుడి కుటుంబ సభ్యుల నుంచి సమాచారం సేకరిస్తున్నామని తెలిపారు.

గాజుల మల్లాపురంలో గపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం -హాజరైన మాజీ ఎమ్మెల్యే

మహిళలను సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

విడపనకల్లు, ఆగస్టు 4 ప్రభాత వార్త : మండలంలోని పాల్తూరు గ్రామ పంచాయతీ పరిధిలో గల గాజుల మల్లాపురం గ్రామంలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర్‌రెడ్డి హాజరైయ్యారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలేను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అదే విధంగా ప్రభుత్వ పథకాలు అర్హులకు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిడి తెలుసుకున్నారు. ప్రజలు తెలిపిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని వివిధ శాఖల అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆశాడే సమావేశం

సమావేశంలో పాల్గొన్న ఎఎన్ఎంలు, ఎంఎల్‌పిహెచ్ఎస్, ఆశావర్కర్లు

గుమ్మఘట్ట, ఆగస్టు 4 ప్రభాతవార్త : గుమ్మఘట్టలో ఆశాడే సందర్భంగా వైద్యాధికారి రమేష్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వైద్య అధికారి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 నుంచి ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ కార్యక్రమం చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం, ఎంఎల్‌హెచ్, ఆశావర్కర్లు చేయవలసిన విధులు గురించి తెలిపారు. సీజనల్ వ్యాధులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ మురళీధర్, సూపర్‌వైజర్లు రవికుమార , జయమ్మ, ఎఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ప్రేమికుల ఆత్మహత్యాయత్నం-ప్రియురాలి మృతి

బెళుగుప్ప, ఆగస్టు 4 ప్రభాతవార్త : మండల పరిధిలోని నరసాపురం గ్రామంలో నారప్పతోటలో బుధవారం రాత్రి కెంచనపల్లి ధనుంజయ- రాయదుర్గం పట్టణంలోని ఎస్సి కాలనీకి చెందిన శ్రీకన్య కొంతకాలం నుండి ప్రేమించుకుంటున్నారు. కులాంతర వివాహం కావడంతో ఇంటిలో ఒప్పుకోవడం లేదని తోటలోకి వెళ్లి క్రిమిసంహారక మందును సేవించారు. దీంతో అక్కడే అపస్మారకస్థితిలో పడిపోయారు. కెంచంపల్లి గ్రామానికి చెందిన తల్లితండ్రులు తెలుసుకుని కళ్యాణదుర్గం అసుపత్రికి తరలించగా, సరైన చిక్సిత్సల కోసం అనంతపురం సర్వజనాసుపత్రికి తరలించారు. అయితే అనంతపురంలో చికిత్స పొందుతూ శ్రీకన్య మృతి చెందినదని ఎస్ఐ తెలిపారు. ధనుంజయ అపస్మారకస్థితిలో చికిత్సలు పొందుతున్నాడన్నారు. అమ్మాయి తల్లితండ్రులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

ఎంపి గోరంట్ల మాధవ్‌ను బర్తరఫ్ చేయాలి -వామపక్షాల నిరసన

నిరసన వ్యక్తం చేస్తున్న వామపక్షాల నేతలు

పుట్టపర్తిటౌన్, ఆగస్టు 04, ప్రభాతవార్త : ఎంపి గోరంట్ల మాధవ్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలని సిపిఎం, సిపిఐ, వామపక్షాల నాయకులు ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. గురువారం పట్టణంలోని గణేషన సర్కిల్‌లో టైర్లు కాల్చి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్, సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ మాట్లాడుతూ, సభ్య సమాజం మహిళా లోకం సిగ్గుపడేలా ఎంపి ఒంటిపై దుస్తులు లేకుండా అసభ్యంగా , మహిళలను కించపరిచేలా మాట్లాడడం దారుణమన్నారు. అత్యున్నత పార్లమెంట్ స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తున్న వ్యక్తి ఇలా ప్రవర్తించడం చాలా సిగ్గు చేటని,వ ఎంటనే ఎంపిని వైసిపి పార్టీ నుండి తొలగించి ఎంపి పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఇతర రాష్ట్రాల్లో ఇలాంటి సంఘటనలు జరగినప్పుడు బర్తరఫ్ చేసిన సందర్భాలు ఉన్నాయన్నారు. నైతిక విలువలు లేని ఎంపి గోరంట్ల మాధవ్ ఆపదవికి అనర్హుడని, వెంటనే అతనిపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో మహిళా లోకమే అతనికి తగిన బుద్ధి చెబుతుందనిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ప్రధాన కార్యదర్శి వెంకటేష్, జిఆల్ల సిపిఎం నాయకులు పెద్దన్న, పైపల్లి గంగాద్రి, లక్ష్మినారాయణ, సాంబశివ, వినోద్, శ్రీనివాస్, సిపిఐనియోజకవర్గ కార్దర్శి ఆంజనేయులు, ఎఐటియు జిల్లా కార్యదర్శి బయన్న, రాజేంద్ర, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నీటితొట్టెలో పడి చిన్నారి మృతి

మృతి చెందిన చిన్నారి పృథ్వి

కొత్తచెరువు, ఆగస్టు 04, ప్రభాతవార్త : ఆడుకుంటూ వెళ్ళి నీటి తొట్టెలో పడి చిన్నారి మృతి చెందిన సంఘట గురువారం మండల పరిధిలోని తలమర్ల గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం తలమర్ల గ్రామానికి చెందిన హుమప్పగారి మారుతి, సరస్వతి దంపతుల కుమారుడైన పృథ్వి(3) అనే బాలుడిని తల్లి ఆధార్ తీయించుకోవడానికి కొత్తచెరువు వెళ్ళి వచ్చిన పిల్లలకు తినుబండారాలు తీసుకువచ్చేందుకు తల్లి సరస్వతి సమీపంలోని దుకాణానికి వెళ్ళింది. ఆ సమయంలో బాలుతో ఆడుకుంటున్న బాలుడు దురదృష్టవశాత్తు ఆరడుగుల నీటితొట్టెలోకి జారిపడి మృతి చెందినట్లు బంధువులు, గ్రామస్తులు తెలియజేశారు. వారికి ఇద్దరు కుమారులు ఉండగా పెద్దకుమారుడు కార్తిక్ (4) స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో చదువుకుంటున్నాడు. రెండవ కుమారుడైన పృథ్వి మృతి తో ఆ పసి పిల్లవాడు తల్లి దండ్రులు కన్నీటి పర్యాంతం చెందారు.

ఎంపి గోరంట్ల మాధవ్‌ను పదవి నుండి తొలగించాలి

-సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.డి.సంజీవప్ప

కళ్యాణదుర్గం, ఆగస్టు 4 ప్రభాతవార్త

ఎంపి గోరంట్ల మాధవ్ బూతు వీడియో సభ్య సమాజం తలదించుకునేలా ఉందని, పార్లమెంటు సభ్యుడుగా బాద్యతాయుతమైన పదవిలో ఉండి ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన గోరంట్ల మాధవ్ బూతు వీడియో ద్వారా మహిళా సమాజాన్ని కించపరచారని అయనను వెంటనే పదవి నుండి తొలగించాలని సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎండి సంజీవప్ప ఒక ప్రకటనలో డిమాండ్ చేసారు. వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మహిళలకు రక్షణలేదని, దాడులు జరుగుతున్నాగ్నయని, అత్యాచారాలు పెరిగిపోయాయని పేర్కొనా ్నరు. గోరంట మాధవ్‌కు ఎంపిగా కొనసాగే అర్హత లేదని కనుక వెంటనే తొలగించాలని డిమాండ్ చేసారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

డి.హిరేహాళ్ ఆగస్టు 4 ప్రభాత వార్త : మండలంలోని మురడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వివిద రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అజాదిక అమృత్ మహోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.రఘురాం వారి ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సాంస్కృతిక కార్యక్రమాల పోటిల్లో గెలుపొందిన విద్యార్థులకు గ్రామ సర్పంచు గంగప్ప చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఇందులో ఐకేపీ సిసి అనుక, అనిమేటర్లు బసవరాజు, రంగప్ప, మారెక్క, వీవో లీడర్లు లక్ష్మిదేవి, డి.అనిత ఆయా సంఘాల సబ్యులు పాల్గొన్నారు.

బాధ్యత నెరవేర్చిన వలంటీర్



ఆసుపత్రిలో పింఛను పంపిణీ చేస్తున్న వలంటీరు

డి.హిరేహాళ్ ఆగస్టు 4 ప్రభాతవార్త : మండలంలోని గొడిసెలపల్లి గ్రామ సచివాలయంలోని మూలింటి సరస్వతి అనారోగ్యం బారిన పడింది. గత నాలుగు రోజుల క్రితం చికిత్స కోసం బళ్ళారి పట్టణంలోని ఆసుపత్రిలో చేరింది. ఈ సమాచారం తెలుసుకున్న గ్రమ సర్పంచు రాళ్ళ రామలక్ష్మి, వైకాపా నాయకులు రాళ తిమ్మారెడ్డి వలంటీరు సరస్వతి ని బంళ్ళారి ఆసుపత్రికి పింఛను అందించేల చర్యలు చేపట్టారు. వారి ఆదేశాల మేరకు వలంటీరు గురువారం బళ్ళారి ఆసుపత్రికి వెళ్ళి లబ్దిదారు రాలికి పింఛను అందించి తన బాధ్యతను నెరవేర్చారు.

శవ రాజకీయాలతో ప్రజలను మభ్యపెడుతున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ

-ఇన్‌చార్జి ఉమామహేశ్వరనాయుడు

పట్టణ సిఐకు ఫిర్యాదు చేస్తున్న ఇన్‌చార్జి ఉమామహేశ్వరనాయుడు

కళ్యాణదుర్గం, ఆగస్టు 4 ప్రభాత వార్త : అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శవరాజకీయాలతో ప్రజలను మభ్యపెడుతోందని తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి ఉమా మహేశ్వరనాయుడు ఆరోపించారు. ఎన్‌టిఆర్ చిన్నకూతురు ఉమమహేశ్వరీ మరణం పట్ల వైఎస్ఆర్ కాంగ